స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి.ఎం,ఏ

101592

వరంగల్‌లోగూడా టూరిస్ట్ బస్

ఈనెల 31 నుండి ప్రతి ఆదివారం ఏర్పాటు

హైద్రాబాద్, డిసెంబర్ 21; హైద్రాబాద్ నాగార్జునసాగర్‌లలో చారిత్రిక మరియు ప్రధానస్థలాలసందర్శనకై పర్యటకులకొరకు రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ బస్సులఏర్పాటు చేసినట్లే వరంగల్‌లో గూడా ఏర్పాటుచేయబడుతున్నది.

వరంగల్‌లో ఏర్పాటుచేయబడే బస్సు యాత్రికులను కోట, వేయి స్తంభాల దేవాలయం, రామప్ప దేవాలయం, పాఖాలచెర్వులకుత్రిప్పగలదు. ప్రతి ఆదివారం ఏర్పాటుచేయబడే ఈబస్సు రేట్లుఒక్కొక్కరికి రు. 7. డిసెంబర్ 31వ తేదినుండి ఈబస్సు ఏర్పాటుచేయబడుతున్నది.

సంపుటి 14 సంచిక: 333 - :: హైద్రాబాద్ శుక్రవారం 22 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

పోర్చుగల్ మూర్ఖత్వానికి యు.ఎన్.మద్దతు

న్యూయార్క్, డిసెంబర్ 21

గోవా వ్యవహారం భద్రతామండలిలో చర్చకు వచ్చినప్పుడు, తన వలసలను పోర్చుగల్, తనరాజ్యంలో అంతర్భాగాలుకావని గోవా భారతదేశానికి చెందినదన్న సూత్రం ప్రాతిపదికగా యునైటెడ్ స్టేట్సుకు ఇండియాకు అంగీకృత మయ్యేలా ఒక రాజీ తీర్మానాన్ని సమితిశాశ్వతాలిక కార్యదర్శి తేదలపగా పోర్చుగల్ ప్రదర్శించిన మొండివైఖరి అదేశానికి యు ఎన్.ప్రతినిధి స్టీవెన్‌సన్ ఇచ్చినమద్దతువల్ల అట్టి ప్రయత్నం విరమించుకోవలసివచ్చింది.ఆసందర్భంలో స్టీవెన్‌సన్ పోర్చుగల్ పై ఏమాత్రం ఒత్తిడితేవడానికి అంగీకరించలేదని తెలుస్తున్నది.

కటాంగా ప్రత్యేకత రద్దుకు ఒప్పందం

షోంబే-అదౌల చర్చల విజయం

లియోపాల్డువిల్, డిసెం 21

క్రిస్టమస్ పండగనాటికి కాంగోలో శాంతిని స్థాపించడానికి ఉద్దేశిస్తూ కాంగో ప్రధాని సిరిల్ అదౌలా,కటాంగా అధ్యక్షుడు షోంబేలు కిటోనా స్థానంలో రెండు దినాలు చర్చలు జరిపి ఒక ఒప్పందానికి వచ్చారని నేడు అమెరికా రాయబారి ఎడ్మండ్ గులియన్ ప్రకటించాడు. కటాంగా ప్రత్యేక అస్తిత్వం రద్దయి కాంగో ఐక్యత పరిపోషింపబడుటే ఒప్పందం అంశమని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి.

ఈ చర్చలు ముగిసినవి కాబట్టి షోంబే తిరిగి దక్షిణ రొడీషియాలోని ఎండోలాకు విమానంలో వెళ్ళిపోయాడు- సమితి సేనలచేపూర్తిగా చుట్టుముట్టిఉన్న కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్‌కు షోంబే ఎన్‌డోలా నుండి బహుశా నేడే చేరవచ్చునని కుంటున్నారు. కేంద్ర కాంగో ప్రధాని అదౌలా తన ప్రతినిధివర్గంతోకిటోనా నుండి బయలుదేరి లియోపాల్డువిల్‌కు చేరాడు.

చర్చలు నిన్న రాత్రి ప్రతిష్టంభనకు గురికాగా సమావేశం వెలుపలకాంగో ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి సమితి అండర్ సెక్రటరీ రాల్ఫ్‌బంచ్, గులియన్, సీనియర్ సమితి అధికారులు కొన్ని పరిష్కార సూచనలు ఇచ్చారట. ఆ తర్వాత 5న్నర గంటల చర్చల అనంతరం ఒప్పందం కుదిరింది.

గత ఆగస్టులో అదౌలా కాంగో ప్రధానిఅయిన తర్వాత షోంబేతో కలవడం ఇదే మొదటిసారి. కాంగో ప్రభుత్వం తరపున విదేశాంగ మంత్రి జస్టిన్ బొంబాకో, దేశ వ్యవహారాల మంత్రి క్రిస్టోఫర్ బెన్యే, న్యాయ మంత్రి రెమిఎంవాంబాలు, కటాంగా ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి జీన్‌కిబ్వే, బ్రిస్సెల్స్‌లోని ప్రతినిధి టడిలాన్ ఎంవాంబాలు కూడా చర్చలలో పాల్గొన్నారు.

ఎలిజబెత్‌విల్ చేరగానే షోంబే యీ ఒప్పందాన్ని గూర్చి వ్యాఖ్యానించగలడట. ఆశించినదంతా ఒప్పందంలో ఉందనీ అది అమలుజరిగితే కటాంగా రాష్ట్రం కాంగో దేశాంతర్భాగమే అవుతుందనీ అభిజ్ఞులు తెలిపారు.

కిటోనా నుండి బయలుదేరుతూ ప్రధాని అదౌలా కాంగో రాజ్యాంగము ప్రకారము కటాంగా ప్రాతిపదిక చట్టానికి అధీనముగా వ్యవహరించాలన్న నిబంధనను షోంబే అంగీకరించినట్లు విలేఖరులకు తెలిపాడు.

కొత్త రాజ్యాంగాన్ని రూపొందించేందుకు షోంబేకు చెందిన కొనాకట్ పార్టీ వారయిన పార్లమెంటు సభ్యులు లియోపాల్డువిల్‌కు రావాలని కూడా ఉభయపక్షాలూ అంగీకరించాయని కాబట్టి కటాంగా కిరాయి దళాలు కూడా కాంగో అధ్యక్షుడు కసావుబూ అధీనము క్రిందికి వస్తాయనీ కటాంగా కస్టమ్స్, భద్రత, సర్వీసులు కాంగో ప్రభుత్వ పరిపాలనాధికారములోని ఆవుళాయనీ అదౌలా తెలిపాడు.

షోంబే కూడా అదౌలా చెప్పిన అంశాల్ని ధృవపరిచి అయితే వీటి కటాంగా శాసనసభ ఆమోదించాల్సి ఉంటుందన్నాడు. కటాంగాలో యుద్ధ విరమణగూర్చి ప్రశ్నించగా షోంబే సమితి యుద్ధము ప్రారంభించింది, సమితి ఆ యుద్ధము సాగిస్తే మేము రక్షించుకొంటూనే ఉంటాం అన్నాడు.

—

కింగ్‌కోఠిలోదొంగతనం

హైదరాబాద్, డిసెం 21

కింగ్‌కోఠి భవనంలో నిజాం ప్రయివేటు చేంబర్‌లోని ఒకగదిలో విలువగలనగలుకొన్ని ఈనెల 16-17 తేదీలలోరాత్రిదొంగిలించబడినవి, విలువగల రాళ్ళుపొదిగిన గాజులుకర్ణాభరణాలు ఒక ఉంగరం బ్లవుజుపిన్ను ఈ దొంగిలింపబడిన వస్తువులలో ఉన్నాయి. సెంట్రల్ క్రైమ్స్ స్టేషన్ వారు ఈకేసును దర్యాప్తుచేస్తున్నారు.



21 వ తేదీన జూబ్లీ హాలులో మున్సిపాలిటీల చైర్‌మెన్‌లు మరియు కమిషనర్ల వార్షిక సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రారంభించారు.

టిబెట్ ప్రజలను అణచివేస్తున్నందుకు సమితి ఆందోళన

నాల్గురాజ్యాల తీర్మానానికి ఆమోదం

న్యూయార్క్, డిసెం 21

టిబెటు ప్రజలకు ప్రాథమిక మానవహక్కులను, స్వాతంత్ర్యాన్ని, స్వయంనిర్ణయాధికారాన్ని నిరాకరించే పద్ధతులు నిలిపివేయబడాలని పునరుద్ఘాటిస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీగతరాత్రి తీర్మానించింది.

ఈ తీర్మానం ముసాయిదాను ఎల్ సాల్వడార్ మలయా, ఐర్లండు, థాయిలాండులు ప్రతిపాదించాయి. అనుకూలముగా 56 ఓట్లు వచ్చాయి. 29 రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొలేదు. సోవియట్ వర్గంరాజ్యాలు, క్యూబా కలిసిమొత్తం 11 రాజ్యాలు వ్యతిరేకంగా ఓటుచేశాయి.

టిబెట్ ప్రజల ప్రాథమిక మానవహక్కుల్ని ఉల్లంఘిస్తూ వారిసాంస్కృతిక మతజీవితాన్ని అణచిపారవేస్తున్న పరిస్థితులవల్ల తీర్మానములో తీవ్రాందోళన వ్యక్తపరచబడింది

టిబెటు ప్రజల మతవిశ్వాసాల ధ్వంసంచేసి టిబెటును చైనాలో అంతర్భాగంగా చేసుకోవడానికి చైనా ప్రయత్నిస్తున్నదని మలయా ఆరోపించింది.

గతరాత్రి జనరల్ అసెంబ్లీలో మలయా ఫెడరేషన్ ప్రతినిధి డాటో సిక్ అహ్మద్ ఖాన్ మిల్ మాట్లాడుతూ టిబెట్ ప్రజల చైనా తీవ్రంగా అణచివేస్తున్న వాస్తవపరిస్థితుల ఇంకాకొనసాగుతూనే ఉన్నదన్నారు. ఎంతోమంది ఈపోరాటంలోమరణిస్తున్నారు. ఎంతోమంది పొరుగు దేశాలకు పారిపోయి తలదాచుకొనేలా చేయబడుతున్నారు. ఈవిధంగా నెలకు10వందల నుండి 2 వేల వరకు టిబెట్ వ్రజలు వలసవెళ్ళిపోతున్నారుఅని ఈమలయా ప్రతినిధి వివరించాడు.

ప్రాథమికమానవహక్కులుస్వయం నిర్ణయాధికారం లేకుండా టిబెట్ ప్రజలు అణచబడటాన్ని నిరోధించాలని జనరల్ అసెంబ్లీలో మలయా ఐర్లండు థాయిలాండు ఎల్ సాల్వడార్ దేశాలు ప్రతిపాదించిన తీర్మానంపై మలయాప్రతినిధి ప్రసంగిస్తూ టిబెట్‌లో సంఘటనలు అధిక ఆందోళనను కల్గిస్తున్నాయన్నాడు.

—...

గోవాలో ప్రజోపయోగ సర్వీసుల ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెం 21

గోవాలో టపాతదితర ప్రజోపయోగ సర్వీసులు నిన్న మధ్యాహ్నం నుండి యథారీతిగా పనిచేస్తున్నాయనీ పాంజిం-ఢిల్లీలమధ్య టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాలు నెలకొన్నాయనీ నేడు రక్షణశాఖ ప్రతినిధి చెప్పారు. త్వరలోనే గోవావాసుల్నుండి సాకల పర్యాయాలు కూడా ప్రారంభించబడగలవని ఆయన అన్నారు.

భారత సైనికద్వారా బ్రిటిష్‌లోని తమవారికి వార్తలు పంపించుకోడానికి బ్రిటిష్ వ్యక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడినాయి. పోర్చుగీస్ మహిళలు, పిల్లలు యిదివరకే తమ దేశానికి వెళ్ళిపోయారు. పోర్చుగీసు సైనికుల్ని వారివారి బారకాసుల్లోను పోర్చుగీసు అధికారుల్ని వారు వారి ఇండ్లలోనే ఉంచి బయటికి రానీయడంలేదని రక్షణశాఖ ప్రతినిధి తెలిపారు.

ఒక్కడామన్ లోతప్ప మరెక్కడా అసలు ప్రతిఘటన ఏమీలేదని ఆయన చెప్పారు.

ఢిల్లీలో నిమ్మజాతి ఫల ప్రదర్శనం

జనవరి 5 నుంచి 7 వరకూ

న్యూఢిల్లీ, డిసెం 21

నిమ్మజాతిఫలాల ద్వితీయ అఖిల భారత ప్రదర్శనం న్యూఢిల్లీలో 1961 జనవరి 5 నుంచి 7 వ తేదీ వరకూ భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంతో జరుగుతుంది.

దీనిలో నారింజ, నిమ్మ, ద్రాక్ష, అనానపళ్ళు ప్రదర్శించబడతాయి. ఉద్యానవన యజమానులూ, సరదాగా తోటలు పెంచేవారూ, తోటలూ, ఉద్యానాలూ పెంచే ప్రభుత్వశాఖలూ, యీ ప్రదర్శనంలో పాల్గొనవచ్చును.ఇళ్ళలోవాడకంనిమిత్తం తయారుచేసుకున్న పళ్ళరసాలూ, వ్యాపారార్థం తయారుచేసిన పళ్ళరసాలూకూడా ప్రదర్శించబడతాయి.

ఈ ప్రదర్శనంలో ఉత్తమంగాపరిగణించబడిన వాటికి వెండి కప్పులూ, ట్రాఫీలూ, నగదు బహుమతులూ, ప్రశంసాపత్రాలూ బహూకరించబడతాయి.

గోవా వ్యవహారంపై అమెరికా నిరాశ

ఐక్యరాజ్య సమితి ద్వారా ఇకచేయగలిగిందిలేదని స్టీవెన్సన్ నిర్ణయం

న్యూయార్కు, డిసెం 21

గోవా సమస్యపై భద్రతా సంఘం ఎట్టినిర్ణయమూ గైకొనజాలనందున ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశానికి గోవా సమస్యను ప్రతిపాదించాలనుకున్న అమెరికా తన ఉద్దేశాన్ని విరమించుకుంది.

104 రాజ్యాల సభ్యత్వంగల సమితిలో కూడా గోవా సమస్యకు భవిష్యత్తు ఉండదనీ భద్రతా సంఘంలో జరిగిందే జరుగుతుందనీ అమెరికాప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ నిర్ణయించుకున్నట్లు అభిజ్ఞ వర్గాలు తెలిపాయి. కాబట్టి గోవాపై ఇండియాతీసుకున్న చర్యనుగురించి ఏమిచేయడానికి ఐక్యరాజ్య సమితికి అధికారంలేదని అమెరికా పరిగణించినట్లేనని యీ నిర్ణయాన్నిగురించి వ్యాఖ్యానిస్తున్నారు.

ఒకవేళ సమితిలో ఇండియా సేనలు వైదొలగాలంటూ తీర్మానం తెచ్చినప్పటికీ అరికెలవడానికి కావలసిన మూడింట రెండు వంతుల మెజార్టీ రాదని కూడా అమెరికా స్థిరపరచుకుంది. అయితే అసెంబ్లీలో అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని గురించిన తీర్మానాన్ని ఇండియా తెచ్చినప్పుడు గోవావ్యవహారాన్నిగురించిన ఆక్రమణను స్టీవెన్సన్ వెళ్ళలోసుకోగలడట.

మునుపటి అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ కాలంనాటి ఇండియా వ్యతిరేక విధానానికి తిరిగి అమెరికా దిగజారుతున్నదా అని సమితికిసంబంధించిన భారతీయ వర్గాలు అనుమానిస్తున్నాయి. నిన్న సమితి ధర్మకర్తృత్వసంఘంలో పోర్చుగీసు ప్రతినిధి కాసోగారిన్ ఇండియాను విమర్శించదలిచినప్పుడల్లా అమెరికా ప్రతినిధి జోనాథన్ బింగంహాగాలాండ్ ప్రశ్నకు ప్రస్తావనకు తీవడంకూడా యీ అనుమానాలకు కారణమౌతున్నది. భారత ప్రతినిధి శ్రీ జే.ఎస్. ఖోస్లా బ్రిటిష్ గయానా సమస్య ప్రస్తావించగా అమెరికా ప్రతినిధి నాగాలాండ్ ప్రశ్న తెచ్చాడు. బ్రిటిష్‌గయానాకు, నాగాలాండ్‌కు పోలికలేదని శ్రీఖోస్లా అమెరికా ప్రతినిధికి జవాబిస్తూ అన్నారు.

మంచి నీటి సరఫరా, మురుగు పారుదల స్కీములు

మున్సిపాలిటీలకు తోడ్పడేందుకు బోర్డు నిర్మాణానికి ప్రభుత్వ యోచన

హైదరాబాదు, డిసెం 21

రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలలో మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరాస్కీముల అమలునకయి ఒక బోర్డును ఏర్పాటు చేసే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పరిశీలిస్తున్నది.

ఆంధ్ర ప్రాంతపు మున్సిపల్ కమిషనర్లు, చైర్‌మెన్‌ల నాలుగవ సమావేశాన్ని ప్రారంభిస్తూ నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఈ విషయాన్ని తెలిపారు. మున్సిపల్ పరిపాలనా మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రాంతములో 48 మున్సిపాలిటీలు ఉన్నాయి. వాని ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానాలపై తెలంగాణా స్థానిక మున్సిపాలిటీల అధ్యక్షులు స్థానిక కమిషనర్లు ఈసమావేశంలోపాల్గొన్నారు.

మున్సిపాలిటీలు ప్రజలకు ల్పించకవలసిన ప్రధాన సౌకర్యాలు మంచినీటి సరఫరా మురుగు పారుదల అని ఈ రెండు స్కీముల అమలుకు ప్రధానమైన కొరత డబ్బని రెండవ ప్రణాళికలో మంచినీటి సరఫరా మురుగు పారుదల పథకాలకు రు 680 లక్షలు మాత్రమే కేటాయించబడినవని ఆంధ్రప్రదేశ్ జనాభాలో అరింట ఒకవంతు పట్టణ ప్రాంతాలలో ఉన్నదని అందువల్ల డ్రైనేజి వాటర్ వర్క్స్ స్కీముల అమలు అవసరం అధికంగా ఉన్నదని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో వివరించారు. ఒక బోర్డు ఏర్పరచిన ఈపథకాల అమలుకు ద్రవ్యాన్ని సమకూర్చడం సుకరమవుతుందని ప్రభుత్వము ఈప్రతిపాదనను పరిశీలిస్తున్నదని అన్నారు.

ప్రజా జీవితపు అన్ని రంగాలలో మున్సిపాలిటీలు అసక్తిని ప్రదర్శించి సంక్షేమాన్ని సాధించాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు. పట్టణాలకు కాక మున్సిపాలిటీలు పట్టణాలలో ఉండే ప్రజలఅభివృద్ధికి దోహదమివ్వాలన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. నరసింగరావు ప్రజారోగ్య పరిరక్షణ మున్సిపాలిటీ ప్రధాన కర్తవ్యమని అందుకై మురుగునీటి పారుదల మంచినీటి సరఫరా పథకాలకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ పాలన సవ్యంగా సాగడానికి అధికారులు అనధికార సభ్యులు పరస్పరం సహకారభావంతో మెలగాలని కోరారు.

తర్వాత మున్సిపల్ చైర్‌మెన్‌ల చేంబర్ అధ్యక్షుడు శ్రీముప్పనరామరావు, కార్యదర్శి కె. నరసింహారావు ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూకు క్రుశ్చేవ్ అభినందనలు

మాస్కో, డిసెంబర్ 21

భారత ప్రభుత్వము గోవా మొదలగు పోర్చుగల్ లంకల విముక్తం చేసినందుకు ప్రధాని నెహ్రూను అభినందిస్తూ సోవియటు ప్రధాని క్రుశ్చేవ్ టెలిగ్రామ్ పంపాడు.

మాస్కో రేడియో ఈ వార్తను ప్రసారము చేస్తూ భారతదేశ స్వాతంత్ర్యాన్ని సంఘటిత పరచడానికయి భారతప్రభుత్వము తీసుకున్న ఈ చర్యను సోవియటు ప్రజలు బలపరుస్తున్నారని తెలిపింది.

LOANS

WE LEND TO THOSE WHO SAVE
UNIQUE LOAN CORPORATION PRIVATE LTD.

Leading thrift fund organisation grants loans from Rs.300/- to Rs.10,000/- on co-operative basis to shop-keepers, traders & employed persons on personal security. Long term repayment by easy monthly instalments.

For details call or write to:—

H.O. BOMBAY UNIQUE LOAN CORPORATION (P) LTD
B. Shankarlal Building, Abid Road. Hyderabad- A. P.

8 వ దిగ్విజయ వార్షికము!

మీ అభిమాన నటుడు

దేవానంద్

ఆకర్షణీయ నన్నివేళముల నటించగల వ్యక్తి

మిమ్ముల మైమరపించు నృత్యముల సమర్పించుతారా

ఆషా పారేఖ్

ప్రేక్షకుల అభిమాన పాత్రధారి

ప్రాణ్

నసీర్ హుస్సేన్

జబ్ ప్యార్ కిసీసే హోతాహై

శంకర్ జైకిషన్‌యొక్క శ్రావ్యమైన పాటలు

రాయల్‌లో వసూళ్ళు దిగువ పేర్కొనబడినవి:-

మొదటి వారం:- ... రు. 24,209.
రెండవ వారం:- ... రు. 18,727.
మూడవ వారం:- ... రు. 16,803.

రాయల్ హైద్రాబాదు. ప్రతి రోజు 8 ఆటలు: 8-15, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాదు. నేడు ఆటలు: 8-15, 6-15, 9-30.

నేడే మధ్యాహ్నం 12-15 నుండి ప్రారంభం

షమ్మీకపూర్- ఉత్తమ నటుడు
సైరాబాను- అందాల రాణి
సుబోధ్ ముఖర్జీ- ప్రఖ్యాత దర్శకుడు
శంకర్ జైకిషన్- మేటి సంగీత నిపుణుడు

సుబోధ్ ముఖర్జీస్ **జంగ్లీ** (ఈస్టుమ్యాన్ కలర్)

కాశ్మీర్, సిమ్లాల అందమైన దృశ్యములు చూచి ఆనందించండి.

తారా: సైరాబాను, షమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజాగ్రి, లలితాపావర్, హెలెన్.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ. సంగీతం: శంకర్ జైకిషన్.

దిల్ షాద్- హైదరాబాద్.
శుక్ర, శని, ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు ఉ 11-00 నుండి 1-00 గం. మధ్యన అడ్వాన్సు బుకింగ్.

కమల్- హైదరాబాద్.
నేడు, రేపు 3 ఆటలు: 3-15, 6-30 మరియు 9-30.
ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు ఉ 10-00 నుండి 1-00 గం & ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.

అజంతా- సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.
హెచ్చు తరగతులకు ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

గోవాపై చర్యకు చైనా,యుగోస్లావియాల హర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

గోవాపై భారతప్రభుత్వ చర్యను అభినందిస్తూ కమ్యూనిస్టు చైనా, రష్యా, యుగోస్లావియా, చెకోస్లోవేకియా, తూర్పు జర్మనీలు తమ అభిప్రాయాల్ని వెల్లడించాయి.

గోవామీదికి సేనల్ని నడిపినందుకు ఇండియాను సమర్థిస్తూ చైనా ప్రభుత్వం పెకింగ్‌లో ఒక ప్రకటన చేసింది భారతప్రజల డిమాండ్లకు ప్రతిబింబమే గోవా విముక్తి అని ఆ ప్రకటనలో ఉంది. గోవా విముక్తికి అమెరికా నాయకత్వాన సామ్రాజ్యవాద దేశాలు బహిరంగంగా నిరసన తెలుపడం గనుగార్హ విషయమని కూడా పేర్కొనబడింది. తమ దౌత్యవర్గాల ద్వారానే కాక భద్రతా సంఘము ద్వారా కూడా ఇండియాను నిరసింప జేయడానికి అరాజ్యాలు చేసిన ప్రయత్నం విమర్శింపబడింది.

ప్రస్తుతం బొంబాయిలో ఉన్న రష్యాఅధ్యక్షుడు బ్రెజ్నేవ్ గోవా-డయ్యూ-డామన్‌ల విముక్తి భారత దేశ చరిత్రలో ఒక గొప్ప సంఘటన అని గతరాత్రి మహారాష్ట్ర గవర్నర్ శ్రీప్రకాశా ఇచ్చిన విందునందర్భంగా అన్నాడు. యావద్దేశంతో పాటు బొంబాయి ప్రజలు కూడా గోవా విముక్తి ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో తాను బొంబాయిలోఉండ గలిగినందుకు బ్రెజ్నేవ్ హర్షం వెల్లడించాడు. ఇంగ్లండ్‌రాజు మొదటి కాలుపెట్టినచోట ఇండియా గేట్ నిర్మింపబడిందనీ తిరిగి ఆగేట్ వేద్వారానే ఇంగ్లీషువారు వెళ్ళిపోయారనీ కాగా ఆగేట్ వే భారత స్వాతంత్ర్య చిహ్నమనీ బ్రెజ్నేవ్ ప్రస్తావించాడు.

బ్రెజ్నేవ్ నవరివారంగా నేటి ఉదయం బొంబాయినుండి కలకత్తాకు వెళ్ళాడు.

బెల్‌గ్రేడ్‌లో యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇండియా చర్యను సమర్థిస్తూ అనలు పరిస్థితులను గుర్తెరుగక పోర్చుగల్ సహకరించ నిరాకరించినందు వల్లనే ఇండియా తగుచర్య తీసుకోవలసి వచ్చిందని అన్నారు. తన భూభాగంలోని విదేశీ వలసల్ని నిర్మూలించిన ఇండియాచర్య ఐక్యరాజ్యసమితి కాలనీల తీర్మానాను గుణమేనని అవగాహనచేసుకొని బల పరచవలసిందేనని ఆప్రతినిధిఅన్నాడు.

రోంలోని కొందరు నియోఫాసిస్టు యువకులు భారతీయ దౌత్యకార్యాలయంమీద భారీ బీర్ సీసాలు రువ్వారట. దౌత్యకార్యాలయం వెలుపలవారు భారత పతాకాన్ని తగులబెట్టారనికూడా తెలిసింది,

చెకోస్లావేకియా, తూర్పు జర్మనీ ప్రభుత్వాలుకూడా భారత చర్యను అభినందిస్తూ నిన్న ప్రకటనలు చేశాయి.

ఆఫ్రేషియాసంఘటన వ్యవహారాల భారతీయ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రమేశ్వరీ నెహ్రూ సత్యమే రక్త పాతరహితంగా గోవా విముక్తిని సాధించినందుకు ప్రధాని నెహ్రూను, రక్షణ మంత్రి శ్రీకృష్ణ మీనన్‌ను అభినందించారు.

మలయా పత్రికల సమరన

మలయాలోని అన్ని పత్రికలూ గోవాపై ఇండియా చర్యను సమర్థిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి. బ్రిటిష్ యాజమాన్యాన గల "స్ట్రెయిట్స్ టైమ్స్" పత్రిక "నెహ్రూ ఓపిక నడలింది" అనే శీర్షికను వ్రాస్తూ నెహ్రూ చర్యను ఆశియాలో ఎవరూ వ్యతిరేకించరనీ ఈవాడు సైనిక చర్యను నిరసించే పాశ్చాత్యరాజ్యాలు మొదటి నుండి ఇండియా వాదాన్ని గట్టిగా సమర్థిస్తూ వచ్చిఉంటే వారి వాదము బలముగా ఉండేదనీ గోవాపై ఇండియా చర్యను న్యూగినీ (డచ్చి ఆధీనములోని పశ్చిమ ఇరియన్)పై దాడికి స్ఫూర్తిగా ఇండోనీషియా గ్రహిస్తుందనీ తెలిపింది. చైనావారి యాజమాన్యాన గల "సిన్ చూ జిట్ పే" పత్రిక 1504లో బుడుతకీచులు బలవంతాన గోవా, డయ్యూ, డామన్‌లను ఆక్రమించుకున్నారనీ గోవా భారతాంతర్భాగము కాబట్టి సైనిక చర్య తప్పలేదని వ్రాసింది. మలేషియా పత్రిక "మెరిటా హారియన్" ఇండియా చర్యను దురాక్రమణ అని ఎవరూ అనలేరనీ ఆఫ్రేషియా దేశాలన్నీ ఇండియా అండన ఉన్నాయనీ పేర్కొన్నది.

ప్రధానికి వరంగల్ బాలిక విరాళం

వరంగల్, డిసెం 21

స్థానిక ఫాతిమా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి రేణుక ఇటీవలగా భారత ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవానికి తనకానుకగా కరూపాయలబహుమతి బాండును పంపింది. దాన్ని ప్రధాని జాతీయ సహాయకనిధికి చేర్చవలసిందిగా ఆ బాలికకోరింది.

ఆమె విరాళానికి ప్రధాని కార్యాలయం నుండి అభినందనలు తెలుపబడ్డాయి.

ప్లవ సం॥ మార్గశిర బహుళపాడ్యమి పూర్తి
ఆర్ద్రి పూర్తి.
ప వ 8-9 మొ: 4-50 వరకు
(శాలివాహన శకము: 1-10-1883)
22-12-1961 శుక్రవారము

"కాలమడఁగించు జనుఁ
గల్లోలిని గిరిఁ ద్రెంచు
కరణి లో భక్రోధా
శీలత్వకామభయములఁ
దేలు జనుఁడు గాల
వృత్తి తెఱఁగు
నెఱుఁగునే."

—భారతము (శాంతి

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

22 డిసెంబర్ 1961
శుక్రవారము

ఉస్మానియా విశ్వవిద్యాలయము

—(o)—

మొన్న సాయంకాలము జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవము సందర్భమున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ సదాశివరెడ్డిగారు తమ వార్షిక నివేదికలో వెల్లడించిన విషయాలు మిక్కిలి ప్రోత్సాహకరముగా నున్నవని చెప్పవలెను. శ్రీ సదాశివరెడ్డిగారు వార్షిక నివేదికలో తెలిపిన విషయాలు ఉస్మానియా విశ్వ విద్యాలయముయొక్క అభివృద్ధిని సూచించు చున్నవి. కొన్ని సంవత్సరముల క్రిందటి వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిస్థితి కొంత అసంతృప్తికి కారణమై యుండెను. కాని గడచిన కొద్ది సంవత్సరాల యందు ఉస్మానియా విశ్వవిద్యాలయములో తీవ్రమైన మార్పులు శరవేగముగ జరిగినవని చెప్పవచ్చును. సైన్సు, టెక్నాలజి, ఆర్ట్స్ విభాగాలయందు నూతనమైన శాఖలు, కొత్త పాఠ్యవిషయాలు యెన్నో ఉస్మానియా విశ్వ విద్యాలయములో ప్రవేశపెట్టబడినవి. ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అనుబంధమైన కళాశాలలు తెలంగాణా ప్రాంతమంతటను విస్తరించినవి. ఉపాధ్యక్షుల నివేదిక ప్రకారము విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఖ్య ఇరువది వేలవరకు పెరిగినది.

స్నాతకోత్సవములో సమర్పించిన వార్షిక నివేదికలో అనేకమైన జాతీయ విద్యా సంస్థలు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో స్థాపించ బడనున్నవని శ్రీ సదాశివరెడ్డిగారు తెలిపియున్నారు. ఇది యెంతో ముదావహమైన విషయము. కేంద్ర ప్రభుత్వము ఆధ్వర్యమున భూగర్భ విజ్ఞాన పరిశోధనాగారము, ఫారెన్సిక్ ఇన్స్టిట్యూట్ ఉస్మానియా విశ్వ విద్యాలయములో నెలకొల్పబడనున్నవి. మన దేశములో స్థాపించుటకు నిశ్చయించిన నాలుగు ప్రాంతీయ శిక్షణా కళాశాలలలో ఒకటిఉస్మానియా విశ్వవిద్యాలయములో తెరుచుట జరుగగలదు. ఇప్పటికే కొన్ని కేంద్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థలు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో ప్రారంభించబడి పని చేయుచున్నవి. రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును ప్రవేశపెట్టి విస్తృత పరచుటకు విశ్వ విద్యాలయము కేంద్ర ప్రభుత్వముతో ఒక ఒప్పందమును కుదుర్చుకొన్నట్లుకూడ వార్షిక నివేదికలో వెల్లడించబడినది. అణుశక్తి కమిషన్ సహాయముతో మరియొక పరిశోధనా సంస్థను స్థాపించుటకు ప్రయత్నాలు పూర్తియైనట్లు తెలియుచున్నది. భారత రక్షణ మంత్రిత్వశాఖ ఉస్మానియా విశ్వ విద్యాలయములోని భూగర్భశాఖలో ప్రధానమైన పరిశోధనా కేంద్రము నొకదానిని ప్రారంభించుటకు నిర్ణయించినది. ఇవి కాకుండా విశ్వ విద్యాలయ గ్రాంట్సు కమిషన్ మరియు రాష్ట్రప్రభుత్వ సహకారములతో ఉస్మానియా విశ్వవిద్యాలయములో టాగోర్ పీఠము నొకదానిని స్థాపించుటకు నిశ్చయము జరిగినది. ఈ పథకములన్నియు సత్వరముగా అమలు జరిగి పరిశోధనా గారాలు స్థాపించబడినచో ఉస్మానియా విశ్వవిద్యాలయము గొప్ప విజ్ఞాన కేంద్రముగా శోభిల్లగలదనుటలో యేమాత్రము సందేహములేదు.

ఉస్మానియా విశ్వ విద్యాలయములో ఆటలు మొదలయిన వానిమీదకూడ ప్రత్యేకమైన శ్రద్ధ తీసికొనబడుచున్నది. అంతర్విశ్వ విద్యాలయ ఉత్సవాలలో, పోటీలలో ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థులు ప్రశంసాపాత్రమైన ప్రతిభను చూపుచున్నారు. గడచిన సంవత్సరము పరీక్షా ఫలితాలు కొంత అసంతృప్తిని కలిగించినా యీ సంవత్సరము గమనీయమైన అభివృద్ధి జరిగినది. ఇప్పుడు జరుగుచున్న కృషిని దృష్టిలో పెట్టుకొన్నచో భవిష్యత్తులో ఉస్మానియా విశ్వ విద్యాలయము దేశములోని ప్రధానమైన విశ్వవిద్యాలయాలలో ఒకటిగా రూపొందగలదని ఆశించవచ్చును. ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిర్విరామమైన ప్రయత్నాలను సలుపుచున్న శ్రీ సదాశివరెడ్డి గారిని మేము అభినందించుచున్నాము.

...—

ఢిల్లీపై తీవ్రహిమపాతం

న్యూఢిల్లీ, డిసెంబరు 21

రెండు రోజుల నుండి ఢిల్లీ నగరం మీద మంచు విశేషంగా కురుస్తున్నది. నేడు విమాన ప్రయాణాలు సరిగా సాగలేదు. నగరంలో శకటాలుకూడా చాలా నెమ్మదిగా నడువ వలసివస్తున్నది. ఇప్పుడు ఢిల్లీలో ఉష్ణోగ్రత 4 డిగ్రీల సెంటిగ్రేడ్ మాత్రమే ఉంది.

నిన్నపడిన మంచుకన్నా నేడు మరీ ఎక్కువగా హిమపాతం ఉంది. 50 గజాలు దాటి ఏమీ కనిపించలేదు, మధ్యాహ్నానికి కొద్దిగా తెరిపిఇచ్చింది- విమానాలన్నీ కొన్ని గంటల ఆలస్యంగా నడుస్తున్నాయి.

—

విశాఖలో మోటార్ కార్గో నౌక జల ప్రవేశోత్సవం

నిర్మాణకేంద్రం కార్యకర్త చే

విశాఖపట్నం, డిసెం 21

హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో తయారయిన 12300 టన్నుల మోటార్ కార్‌గో నౌకకు గతరాత్రి నిర్మాణ కేంద్రంలోనికార్యకర్త శ్రీ కామేశ్వరరావుఅనువాతడు జలప్రవేశ మహోత్సవం జరిపారు. వెన్నెల వెలుగులలో నౌక తళతళలాడే సముద్రజలాలలో ప్రవేశిస్తుంటే అక్కడ చేరిన కార్మికులు హర్షధ్వానాలు చేశారు.

—

నయాపైసా నిధివసూళ్లు

ఉప్పలకలాన్, డిసెం 21

ఉప్పల్‌కలాన్ జిల్లా పరిషత్తుఉన్నత పాఠశాలలో నవంబరు 20 నుండి 30 వరకు బాలబాలికలలో నయాపైసా నిధికింద ప్రతివిద్యార్థి 25 న.పై పొదుపుచేసి మొత్తము 45 రూపాయలు సమకూర్చినారు. ఆడబ్బుతో ఆవిద్యార్థులకు 25 న.పై. జాతీయ పొదుపు ఉద్యమసీళ్ళనుప్రధానోపాధ్యాయులు శ్రీ టి. జనార్దన్‌రావు ఇప్పించినారు.

శ్రీమీనన్‌పై అమెరికన్ విలేఖరుల దాడి

ఒక విలేఖరి దురుసుతనానికి భారతరక్షణమంత్రి ఆక్షేపణపై క్షమాపణ వేడికోలు

న్యూయార్క్, డిసెంబర్ 21

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న న్యూయార్క్ చేరుకోగానే విమానాశ్రయములో గోలచేస్తూ త్రోసుకువస్తూ తనను ముట్టడించిన విలేఖరులకు జవాబిస్తూ ఇండియా గోవాపై దురాక్రమణ జరుపలేదనీ శాశ్వత దురాక్రమణగా ఉన్న వలస పాలనను తొలగించిందనీ అన్నారు. అక్కడేమి జరుగుతున్నదీ సమితిలో వారికి సరిగా తెలిసినట్లు లేదు కాబట్టి తెలియ జేయడానికే తాను వచ్చానన్నారు.

ఐడిల్ వైల్డు విమానాశ్రయంలో నిన్న శ్రీకృష్ణమీనన్ దిగగానే అమెరికన్ విలేఖరులంతా దాదాపు ఆయన మీద దాడిచేసినంత పనిచేశారు. ఒక టెలివిజన్ విలేఖరి తనను ప్రశ్న అడిగిన తీరును నిరసించి శ్రీమీనన్ అతని దురుసుతనానికి ఆక్షేపణ తెలిపారు. మరో సందర్భముగా ఒక విలేఖరి మరో విలేఖరి నివేదికనుండి త్రోసివేయగా ఆ విలేఖరి మొదటివాని ముక్కుమీద గ్రుద్దాడు.

ఐక్యరాజ్య సమితి సమావేశాలు నేటిరాత్రిగాని లేవు ఉదయముగాని వాయిదావేయనున్నవి కావున ఎప్పుడు మీరు ప్రసంగిస్తారని ఒకరు ప్రశ్నించగా శ్రీ మీనన్ పరిస్థితినిబట్టి తానెప్పుడు ప్రసంగించేది అసలు ప్రసంగించేదిలేనిదీ నిర్ణయించుకుంటానన్నారు.

"అంతర్జాతీయ సహకార సంవత్సర" తీర్మానాన్ని సమితిలో ప్రతిపాదించడానికే శ్రీమీనన్ వచ్చినట్లు అధికార పూర్వకముగా హేతువు చెప్పబడింది.

భారత భూభాగముమీద ఉన్న చైనా సేనల్ని ఏంచేస్తారని ఒక విలేఖరి శ్రీ మీనన్‌ను ప్రశ్నిస్తే అది వేరే సమస్య అని ఆయన అన్నారు.

సమితిలో ఏ సందర్భముగానైనా అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ గోవా ప్రస్తావనతెచ్చి ఇండియాను విమర్శిస్తే భద్రతా సంఘములో స్టీవెన్సన్-సి.ఎస్. ఝూల మధ్యజరిగిన వాగ్యుద్ధం కన్న ఎక్కువ తీవ్రమైన వాగ్వివాదమే స్టీవెన్సన్-మీనన్‌ల మధ్య జరుగ గలదనీ స్టీవెన్సన్ ఇండియా మనస్సును నొవ్వజేయడానికి సిద్ధమైతే అంతకన్న తీవ్రంగా నేమీనన్ అమెరికాను దూషించవచ్చుననీ అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నాయి.

శ్రీ మీనన్ విమానం నుండి దిగగానే విలేఖరులు చుట్టూచేరారు. కొందరు ఉద్రేకంతో ముందుకు త్రోసుకు వచ్చారు అందులో ఒకరు శ్రీ మీనన్‌ను అవమానపరుస్తున్న ధోరణి చూపుతూ "అయితే మీ చర్యను దురాక్రమణ అనరన్నమాట" అని అడిగాడు. శ్రీమీనన్ వెదిమలుకొరుకుమా వెంటనే నవ్వినిబ్బరంగా"ఎవరి సార్వభౌమాధికారాన్నీ మేము ఉల్లంఘించలేదు. సమితిలో ప్రస్తావించడానికి ఏమీ కేసులేనేలేదు" అన్నారు. వెంటనే ఇంకొకరు "మరి మీరుచేసిన దాన్ని ఏమిటంటారు?" అనిఅరిచాడు శ్రీ మీనన్ కోపంగా జవాబిస్తూ "ఇలా గనుక మాట్లాడితే బయటికి పంపిస్తాను. నా మీద అరిచినన్నుఅవమాన పరిచే హక్కునీకులేదు. నువ్వెవరవో తెలుసుకొని మర్యాదగా మాట్లాడు." అన్నారు. దానిపై "ఆయాంసారీ" అని ఆ విలేఖరి గొణిగాడు. ఆ విలేఖరి తనమీదకువచ్చి అరిచినప్పుడు చేప్ రికార్డర్లు పనిచేస్తూనే ఉన్నాయి కాబట్టి మైక్ వద్దకు వచ్చి క్షమాపణ చెప్పుకోవాలని శ్రీ మీనన్ ఆ విలేఖరిని ఆదేశించగా ఆతడువచ్చి "నేను క్షమాపణ కోరుతున్నాను" అని మైక్ ముందుప్రకటించివెళ్ళాడు. తర్వాత తాను కూడా కోపగించుకున్నందుకు శ్రీ మీనన్ నొచ్చుకున్నారు.

శ్రీ మీనన్‌కు ప్రశ్నలు వేయడం ఆయన జవాబులివ్వడం జరుగుతుంటే అమెరికన్ ఫొటో గ్రాఫర్లు ఫొటోలు తీసుకోడానికి విలేఖరులు ప్రాసుకోడానికి పోటీపడి గల్లంతుగా ఒకరి నొకరు త్రోసుకోడంతిట్టుకోడం సాగిచారు. శ్రీమీనన్ చెప్పిన మాటలు కొన్ని ఈగొడవలో వినబడనేలేదు. శ్రీ మీనన్ నవ్వుతూ "అయితేకోపం వచ్చేది నాకుమాత్రమేకాదన్నమాట" అనుకున్నారు.

చైనా దురాక్రమణను గురించి, పశ్చిమ ఇరియన్ సమస్యపై ఇండోనీషియాకు సమితి కార్యదర్శి విజ్ఞప్తిని గురించి విలేఖరులు ప్రశ్నింప మొదలిడగా శ్రీ మీనన్ గోవాను గురించి ఏమైనా ప్రశ్నించండిగాని ఇతర సమస్యల్ని తీసుకువచ్చి ముడి పెట్టవద్దని మందలించారు. ఇండోనీషియావాదన బలమైనదేనా అని ఒకరు ప్రశ్నిస్తే శ్రీ మీనన్ "బలమైనదే, ఇండియాఎప్పుడూ దాన్ని బలపరుస్తుందికూడా" అన్నారు. గోవాపై చర్యకూ మీ అహింసా సిద్ధాంతానికి సమన్వయమేమిటి అని ఒక విలేఖరి ప్రశ్నించాడు. అందుకు శ్రీ మీనన్ "మా విధానపు ప్రాతిపదిక అహింసయే. అయితే కాశ్మీర్‌లో మా సేనలున్నాయి. కాంగోలో మా సేనలు పోరాడుతున్నాయి. ఇది అహింసకాదు. కాని మేము 16 సంవత్సరాలు ఓపిక పట్టామని గుర్తుంచుకోండి" అన్నారు.

"అయితే ఈ సమయాన్నే మీరెందుకు ఎన్నుకున్నారు?" అని ఒకరు ప్రశ్నించారు. శ్రీమీనన్ ఇలా జవాబిచ్చారు: "సమయము ఎన్నుకున్నది పోర్చుగీసువారే. మా వాణిజ్య నౌకమీద వారు కాల్పులు జరిపారు. వారు మాజాలరులను చంపారు. మాభూభాగములోనికి 400 అడుగులు చొచ్చుకు వచ్చారు. మా దేశమువంటి దేశము ఇలా చొచ్చుకువస్తే ఊరుకుంటుందా? పైగా వారు వంతెనల్ని, రోడ్లను, భవనాల్ని అన్నీ ధ్వంసము చేయబూనారు. మాదేశములో జాతీయ శక్తులు బలమేమిటో మీకు తెలిసే ఉంటుంది."

"అమెరికా, బ్రిటన్‌ల దృక్పథముపై ఇండియాఅభిప్రాయమేమిటి" అని మరో ప్రశ్న వేయబడింది. ఈ నాటి ప్రపంచము ఎలా ఉందో పోర్చుగీసువారు గ్రహించి ఉంటే పరిస్థితి మరో విధముగా పరిష్కారమయ్యేదనీ ఇంతకూ పోర్చుగీసువారు దురాక్రమణ జరిపిన వారయ్యారనీ, బ్రిటన్ ఫ్రాన్స్‌తో శాంతియుతముగా వ్యవహరించిన ఇండియా పోర్చుగల్‌తో కూడా వ్యవహరించేదేనని శ్రీమీనన్ జవాబిచ్చారు.

రజకులకై ధోబిఘాట్లు

హైదరాబాదులో బహిరంగ సభ

హైదరాబాద్, డిసెంబర్ 21

ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి సంఘం, హైదరాబాదుశాఖ ఆధ్వర్యాన 17 వ తేదీన సిటీబస్‌డిపో సమీపములో వున్న ధోబిఘాటువద్ద బహిరంగసభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. స్వామి అధ్యక్షత వహించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చల్లా నరసింహులు ప్రారంభోపన్యాసమిస్తూ హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలు ఒకే కార్పొరేషన్‌గా మారి విశాల హైదరాబాదు అని పిలవబడుతున్న నగరంలో రజకవృత్తి వారికి ధోబిఘాట్లు లేక, నారాయణగూడా మురికినీళ్ళ వాగులో బట్టలు ఉతకవలసి వస్తున్నదనీ అంతేకాక వర్షాకాలంలో చాదర్‌ఘాట్ పూల్ క్రింద వాగులో బట్టలు ఉతకడం చాలా ప్రమాదానికి దారి తీస్తున్నదనీ ఈ మధ్యన ఎక్కువ వర్షం కురిసినందులకు ఎనిమిది రోజులవరకు వృత్తి చేసుకోవడం మాని వేయవలసి వచ్చిందనీ ఒక్కసారి తాము బట్టలుఉతికే మురికి గుంటలవైపు చూసినతర్వాత న్యాయమనీ తోచిన నిర్ణయానికి అధికారులు రాగలరని ఆశిస్తున్నామనీ అన్నారు.

శ్రీవిఠల్ (ప్రదేశ్ సంఘ కార్యవర్గ సభ్యులు) మాట్లాడుతు అంతా రజకవృత్తి సంఘంలో చేరి సంఘాభివృద్ధికి పాటుబడి కావలసిన సౌకర్యాలు సాధించుకోవలెనన్నారు. శ్రీ బాబురావు మాట్లాడుతూ సహకార పద్ధతిలో కొన్ని లాండ్రీలు నడుపుకుంటే చాలదనీ కావలసిన సబ్బు, సోడా వగైరా సరకులు సరసమైన ధరలకు లభించే యేర్పాట్లు చేసుకోవచ్చుననీ చెప్పారు.

ఈమధ్యన ప్రభుత్వంవారు, రజక వృత్తివారికై ధోబిఘాట్లు కట్టించాలని, మున్సిపాలిటీలకు పంచాయతీలకు ఉత్తర్వులు జారీచేసినందుకు అభినందిస్తూ తీర్మానించారు

—

సిరియా నూతన ప్రధాని

డెమాస్కస్, డిసెం 21

కొత్తగా ఎన్నికైన సిరియా రాజ్యాంగ సభలోని మెజార్టీవక్త నాయకుడు మారుఫ్ దావలిబిని సిరియా నూతన ప్రధానిగా నియమిస్తూ అధ్యక్షుడు నజీకుర్ సీ ఒక ప్రకటన చేశాడు.

నల్గొండ జిల్లా విద్యా పథకాలకు 105 లక్షలు

కేటాయించ బడినట్లు పరిషత్తు అధ్యక్షుడు శ్రీజి.ఎస్.రెడ్డి వెల్లడి

నల్గొండ, డిసెం 21

మూడోప్రణాళిక క్రింద నల్గొండ జిల్లాలో విద్యా పథకాల అమలునకై 105 లక్షలు కేటాయించ బడినట్లు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. రెడ్డి ఆలేరు హైస్కూలు సైన్స్ లేబొరేటరీభవనానికి శంకుస్థాపన కావిస్తూ తెలిపారు. దేశార్థికవ్యగతికి శాస్త్రీయ వ్యగతికి కూడా అత్యవసరమని ఆయన అన్నారు.

సైన్స్ లేబొరేటరీ భవన నిర్మాణానికయి కొందరు విద్యార్థుల్ని శ్రమదాన కార్మికులుగా పనిచేయించాలని విద్యార్థి యూనియన్‌కు శ్రీ జి. యస్. రెడ్డి సూచించారు. ఆవిధంగా లభించిన ధనాన్ని పేదవిద్యార్థులకు వినియోగించ వచ్చునని ఆయన పేర్కొన్నారు.

సమావేశానికి ఆలేరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యా సంఘాధ్యక్షుడు శ్రీ యాకుబ్‌రెడ్డి స్వాగతోపన్యాసమిస్తూ ఆలేరు హైస్కూలును మల్టీపర్పస్ హైస్కూలుగా మార్చాలని కోరారు.

ఆలేరు, రామన్నపేట, నూతనకల్లు, దేవరకొండ, హుజూర్‌నగర్ హైస్కూళ్ళలో సైన్సు లేబొరేటరీల నిర్మాణానికయి జిల్లా పరిషత్తు లక్షన్నరధనం కేటాయించిన విషయం పాఠకులెరిగినదే.

శ్రమదానం

సూర్యాపేట పంచాయతీ సమితికి చెందిన తుమ్మలపెనుపహాడ్ గ్రామంలో ఆపోచ్‌రోడ్ నిర్మాణానికి శ్రమదానోద్యమం సాగుతున్నది. పంచాయతిరాజ్ డిప్యూటీ డెవలప్మెంటు కమిషనర్ హాషింలభీఖాన్ సమితికి వచ్చి అది చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని పరిశీలించారు. తిరుమలగిరి, చేకుమట్ల గ్రామాలకుకూడా ఆయన వెళ్ళి గ్రామస్థుల కృషిని అభినందించారు.

నారాయణపూర్ బ్లాక్ కేంద్రం

నారాయణపూర్ సమితికి చెందిన బ్లాక్ హెడ్‌క్వార్టర్సును మునుగోడు గ్రామానికిమార్చాలని సమితిసభ్యుడు అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశమై మూడింట రెండువంతుల మెజార్టీతో కోరారు.

1960-61లో నల్గొండ జిల్లాలో ఉత్తమగ్రామంగా "మునుగోడు" ఎన్నికైంది. ఈ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకోసం 2 ఎకరాల భూమి పదివేలధనంగ్రామస్తులిచ్చారు.

1962-63కు చెందిన 8 లక్షల బడ్జెటునుకూడా సమితి ఆమోదించినది బడ్జెట్‌లో 0.74 లక్షల మిగులు చూపబడింది. వచ్చేఏడు మునుగోడులో 6 పడకలుగల ఆసుపత్రి నిర్మాణానికి కూడా తలపెట్ట బడింది. జిల్లాలో నీటివనరులవిస్తరణకు లక్ష, ప్రాథమిక విద్యా విస్తరణకు 1.60 లక్షలు కేటాయించబడ్డాయి.

—

హైదరాబాదు హిందీ ప్రేమీ మండలి

హైదరాబాదు, డిసెం 21

హైదరాబాద్ హిందీప్రేమీమండలి సమావేశం 17 వ తేదీన శ్రీ మధుసూదన చతుర్వేది అధ్యక్షతన రాజాబహదూర్ బన్సీలాల్ బాలికావిద్యాలయంలో జరిగి యీ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది:

కె. వి. అయ్యప్పశాస్త్రి (అధ్యక్షుడు), కె రామచంద్రరావు (ఉపాధ్యక్షుడు), సి. నరసింహమూర్తి (కార్యదర్శి), పి. రామిరెడ్డి. ఎన్. మాలకొండయ్య (సంయుక్తకార్యదర్శులు), మధుసూదన చతుర్వేది (కోశాధికారి), మరి 15 గురుసభ్యులు-

...—

విశాఖాబాదు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

విశాఖాబాద్, డిసెం 21

విశాఖాబాదు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం కొత్తగడి గ్రామములో 12 వ తేదీన జరిగి యీ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది:

కందాడనారాయణ (అధ్యక్షుడు), కె. చంద్రయ్య (ఉపాధ్యక్షుడు), ఎం. అనంతయ్య (కార్యదర్శి). నాంచారి శివయ్య (కోశాధిపతి), సభ్యులు: అగమయ్య, మల్లయ్య, యు రామయ్య, బుచ్చయ్య, సి. రామయ్య, రుక్కయ్య భీమయ్య.

పుదుచ్చేరి రాష్ట్ర మేయర్ల సంతసం

గోవా విముక్తిని అభినందిస్తూ దేశదేశాల నాయకుల అభినందనలు

పుదుచ్చేరి, డిసెం 21

గోవావిముక్తికి హర్షంవెల్లడిస్తూ పుదుచ్చేరి రాష్ట్రంలోని 16 కమ్యూన్‌లకు కొత్తగా ఎన్నికయిన మేయర్లు అందరూ సమావేశమై ఒకతీర్మానంచేశారు.

ఛీఫ్ కమిషనర్ శ్రీ ఎస్.కె.దత్తా ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

ఇకనయినా నిరాలస్యంగా పుదుచ్చేరి మున్నగు ఫ్రెంచి భూభాగాల చట్టబద్ధ మార్పిడికి ఫ్రెంచి ప్రభుత్వం పూనుకోవాలంటూ ఈ సమావేశంలో మరో తీర్మానం చేయబడింది. స్థానిక పరిపాలనా వ్యవహారాల మంత్రి శ్రీ సి,ఇ భరతన్ అధ్యక్షత వహించారు.

గోవా వ్యవహారంలో ఇండియా చర్యకు వ్యతిరేకముగా అమెరికా మున్నగు రాజ్యాలు తెచ్చిన తీర్మానాన్ని భద్రతా సంఘంలో వీటో ప్రయోగించి ఓడించినందుకు రష్యాను అభినందిస్తూ బెల్‌గాంలోని గోవా రాజకీయమండలి కేంద్రసంఘం సమావేశంలో తీర్మానంచేయబడింది. గోవా ప్రజలంతా భారతాధికారులకు సంపూర్ణ సహకారం అందజేయాల్సిందిగా కోరబడింది.

గోవా నేషనల్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు పీటర్ అల్వారెస్ బొంబాయి నుండి ఒక ప్రకటనచేస్తూ తమ అభివందనీయ కృషి ద్వారా భారత సేనలు గోవా ప్రజల హృదయాలను చూరగొన్నాయని అన్నారు. ఆయన ప్రధాని శ్రీ నెహ్రూకు తమ ధన్యవాదాలు తెలిపారు.

బ్రిటిష్ విలేఖరి కథనం

లండన్‌లోని "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక ప్రత్యేక విలేఖరి ఇవాన్ కాల్విన్ గోవా రాజధాని పాంజిం నుండి బొంబాయికి చేరుకొని పి. టి. ఐ, విలేఖరితో ముచ్చటించి నప్పుడు భారతసేనలుచూపినవిజ్ఞత,సామర్థ్యం, క్రమశిక్షణలకుతానుముగ్ధుడనయ్యానన్నాడుపాంజిం భారతసేనలవశమైనపుడు అతడు పాంజింలోనే ఉన్నాడట. అక్కడ ప్రజాజీవితం ఏమీ దెబ్బతిన లేదనీ బస్సులుకూడా మామూలుగానే నడుస్తున్నాయనీ కాల్విన్ చెప్పాడు. పాంజింలో ఒక్క భవనము కూడా దెబ్బతినలేదనీ ప్రజలంతా భారత పతాకాలు ఊపుతూ సేనకు స్వాగతమిచ్చారనీ కాల్విన్ తెలిపాడు.

28 మంది పోర్చుగీసు సైనికులు 20 మంది భారత సైనికులకు లొంగిపోయిన ఒక సంఘటన చెబుతూ కాల్విన్ పోర్చుగీసు వారివద్ద తుపాకులు గ్రెనేడ్లు ఉన్నప్పటికీ భారత సేనలు పిస్తోళ్ళుకూడా తీయనవసరం లేకపోయిందన్నాడు. బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన విధానంపట్ల గోవన్‌లు కోపావిష్టులయి ఉన్నారన్నాడు కూడా.

గర్వదాయకం

జమ్మూ-కాశ్మీర్ ప్రజా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ప్రేంనాథ్ డోగ్రా భారతసేనను అభినందించారు. మన సేనలు మనకు గర్వదాయకంగా ఉన్నాయనీ చైనా దురాక్రమణను, పాకిస్తాన్ దురాక్రమణను తొలగించి అని యింకా విజయం పొందాల్సి ఉన్నాయనీ శ్రీ డోగ్రా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. జమ్మూ-కాశ్మీరుకు కల్పించబడిన ప్రత్యేక స్థాయిని తొలగించి భారతదేశములోని ఇతర రాష్ట్రాల

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శనివారం డిసెంబర్ 28

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30 లలిత్ సంగీత్: సి. రామకృష్ణశర్మ, 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలవినోదం పిల్లలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 విరామ సంగీతం, 6-20 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 ఖవ్వాలి [కడప దర్గా నుంచి], 7-30 సుగమ్ సంగీత్, 7-40 రవీంద్రనాథ్ కాదినచర్య ప్రసంగము (హిందీ), హజారీ ప్రసాద్ ద్వివేది, 7-50 విరామసంగీతం, 7-55 శ్రోతలఉత్తరాలకుజవాబులు(ఉర్దూ), 8-00 ఆంగ్ల ప్రసంగం, 8-10 విరామ సంగీతం, 8-15 వాద్య సంగీత్, 8-30 రేడియోన్యూస్ రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుత విశేషాలు-పిసంగము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము దినకర్ కైఫిని (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 ఆర్. స్వామినాథన్, 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 ఆర్. స్వామినాథన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, నీలాటిరేవు స్త్రీలకు, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే), 9-00 అం-వా, 9-15 పోస్టుమాన్ నాటిక రచన: ఎం. సరోజినీ దేవి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 చావలి కృష్ణమూర్తి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 వనితావాణి స్త్రీలకు 1-30 యుగళగీతావళి, 1-50 తె.వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కీర్తిడారంగసమీక్ష ఎం.జానకి రామయ్య 7-40 ఫిల్మ్ గీతం, 8-00 చావలి కృష్ణమూర్తి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతము, 8-45 ప్రస్తుత విశేషాలు, 9-00 అం-వా, 9-15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము దినకర్ కైఫిని (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రొ॥ ఎన్. కె. సిద్ధాంతమృతి పట్లసంతాప చిహ్నంగా ఇంగ్లీషు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ 20వ తేదీనమూసివేయ బడింది. ఈఇన్‌స్టిట్యూట్ గవర్నర్లబోర్డుకు శ్రీసిద్ధాంత అధ్యక్షుడు.

ఒకే కార్యాలయములోనే

అన్ని రకములైన బ్యాంకింగ్ సౌకర్యములు లభించును

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

టి.డి.కన్సారా, జనరల్ మేనేజర్

B/C/62 TL

6 వ సంయుక్త వారము

రఘురామ్ ఫిల్మ్సు:

తండ్రులు కొడుకులు

నిర్మాత దర్శకుడు: హేమాంబరధరరావు

తా: కృష్ణకుమారి, శాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నటి "శారద".

దీపక్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.

సోమవారము నుండి: 6-15 మరియు 9-30.

మరియు భారత్- కరీంనగర్ శ్రీప్రభాత్- నిజామాబాద్

—వాణి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి 25 వేలు విరాళం

సినీనటుడు శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావు ప్రకటన

(స్వ. వి.)

విజయవాడ, డిసెంబర్ 21

హైద్రాబాదులో విశిష్టమముగా సారథీ స్టూడియోస్ స్టూడియో స్థాపించిన శ్రీరామకృష్ణ ప్రసాద్‌ను కలసి వుంటే కలదు సుఖము శతదినోత్సవము గత వారములో ఇక్కడ జరిగిన సందర్భముగా పలువురు ప్రశంసించారు. అలాగే ఇంకా నాలుగు స్టూడియోలు మరికొందరు నిర్మించాలని అప్పుడు సినిమాపరిశ్రమఆంధ్రలో వృద్ధి పొందగలదనీ కూడా వారు సూచించారు. చలన చిత్ర నిర్మాత దర్శకుడూ అయిన శ్రీ ఎల్. వి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. శ్రీ కె నరసయ్య స్వాగతము చెప్పారు.

శ్రీ యెండమూరి సత్యనారాయణరావు ప్రారంభములో మాట్లాడుతూ ఇంగ్లీషు, ఫ్రాన్సు కథలను అనుసరించకుండానూ, హిందీ, తమిళ చిత్రాలను కాపీ కొట్టకుండానూ, తెలుగు దనానికి ప్రాముఖ్యతనిచ్చి చిత్రాలు నిర్మించాలని ఆయన నిర్మాతలు సూచించారు. శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ కూడా మాట్లాడారు. మునిసిపల్ కమీషనర్ శ్రీ అజిత్‌సింగ్ చిత్రాన్ని ప్రశంసించారు.

ఈ చిత్రము రాజమండ్రి కుమారి పిక్చర్ ప్యాలెస్‌లోనూ, గుంటూరు లక్ష్మి పిక్చర్ ప్యాలెస్‌లోనూకూడా నూరురోజులు నడిచింది. ఆ హాలుల యజమానులుకూడా ఇక్కడ జరిగిన శతదినోత్సవములో పాల్గొన్నారు.

చిత్రం పంపిణీదార్లు, నిర్మాతలు, ప్రదర్శకులుఒకరికొకరు బహుమతులు ఇచ్చుకున్నారు. పంపిణీదార్లూ, ప్రదర్శకులూ నటీనటులకూ, సాంకేతిక నిపుణులకు సన్మానపత్రాలు బహూకరించారు.

శ్రీ ఎన్. టి. రామారావు కృతజ్ఞత తెలుపుతూ చిత్రాన్ని ప్రశంసించే వారికి కృతజ్ఞత తెలియజేశారు. ఇలాంటి చిత్రాలకు అమ్మకముపన్ను, ఆదాయముపన్నులు మినహాయిస్తే చిత్రనిర్మాత ఉత్సాహంతో ముందుకు వస్తాడనీ మరొక చిత్రాన్ని నిర్మించగలడనీ అన్నారు.

శ్రీమతి సావిత్రి మాట్లాడుతూ సంక్రాంతికి తాను నూరు చిత్రాలలో నటించడము పూర్తి కాగలదనీఅప్పుడు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములో బీద బాలుర సహాయార్థము రు. 25 వేలు విరాళము ఇవ్వదలుచుకున్నానని అన్నారు.

శ్రీ రేలంగి మాట్లాడుతూ, హైదరాబాదులో నటించడం తనకు మహా ఇష్టమనీ, తన మాతృదేశానికి సేవ చేసేందుకు తాను హైదరాబాదులో తీసే ప్రతిచిత్రములోనూ నటించడానికి నిశ్చయించుకున్నాననీ అన్నారు హైదరాబాదులో చదువుకున్న బాలికలుకూడా ఎక్స్ట్రాలుగా లభిస్తున్నారనీ, ఇంకా సౌకర్యాలు పెరగటానికి ఇంకా ఎక్కువ స్టూడియోలు పెరగాలనీ, శ్రీ ఎల్. వి. ప్రసాద్ లాంటి వారు అక్కడ స్టూడియో నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

తాను 152 చిత్రాలలో నటించానని ప్రజాదరణవల్ల హాస్యపాత్రలతో బాటుగా "సీరియస్" పాత్రలను కూడా ధరించాలనే సంకల్పముతో "కలసి వుంటే కలదు సుఖములో" ప్రత్యేకమైన పాత్ర ధరించానని అన్నారు.

శ్రీ ఎస్. వి. రంగారావు మాట్లాడుతూ తనకు ఎల్. వి. ప్రసాద్ ప్రథమములో సినిమాల్లో చేరేందుకు అవకాశము ఇచ్చారని కృతజ్ఞత తెలిపారు.

కుమారి గిరిజ, శ్రీమతి సూర్యకాంతము, శ్రీ హరినాథ్, శ్రీ శాపీ చాణిక్య, శ్రీ అత్రేయ, శ్రీ కొనరాజు ప్రభృతులు ప్రసంగించారు.

బందరు పార్లమెంటు సీటుకు శ్రీ లంక సత్యం పోటీ

(స్వ. వి.)

బందరు, డిసెం 21

అవనిగడ్డ నియోజక వర్గమునకు సర్వస్వతంత్ర సంఘం తరపునమానవు రెడ్డి వరకురామయ్య పోటీ చేస్తాడనీ శ్రీ కాళేపల్లి శ్రీరామశాస్త్రిలుపట్టణ స్వతంత్రపార్టీ తరపున బందరు స్థానానికి పోటీ చేస్తాడనీ బందరు పార్లమెంటుస్థానానికి ప్రముఖ జర్నలిస్టు, విద్యా వేత్త అయిన శ్రీ లంకసత్యం పోటీచేస్తారనీ తెలుస్తున్నది. ఈ విషయములో స్థానిక రాజకీయ పార్టీ నాయకులతో సంప్రదింపులు ప్రారంభించారు.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్ధంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, డిసెం 21

బంగారం	120-25
అశోక్ చిప్	120-75
పసరణ	95-00
వెండి (1కిలోగ్రాంధర)	210-00
చిల్లర (10గ్రాంలధర)	2-12

నిజాంకళాశాల ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్

సంగీత నృత్య నాటకోత్సవ నిర్వహణ

(మా. వి.)

హైద్రాబాద్, డిసెం 21

నిజాంకళాశాల ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యాన యీనెల 19వ తేదీ సాయంత్రం సంగీత నృత్యనాటకోత్సవ కార్యక్రమం నిర్వహించబడినది. పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ యీ కార్యక్రమానికి ప్రధానాతిథిగా విచ్చేశారు, విద్యకు సంపూర్ణత సంతరించడానికి లలితకళలు, ఆధ్యాత్మికోద్దీపనం అత్యవసరమనీ సైన్స్, టెక్నాలజీలు ఎంతగా పెరిగిపోతున్న యుగంలో మానవికోల్లాసానికి లలిత కళల ప్రాధాన్యం ఉండకతప్పదనీ శ్రీ నంబియార్ పేర్కొన్నారు.

నిజాంకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రఘునాథన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. మొదట్లో ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథం స్వాగతం చెప్పారు. కన్వీనర్ మహ్మద్ రఫతుల్లా హుస్సేన్ ధన్యవాదాలర్పించారు.

సంగీత నృత్య నాటకోత్సవ కార్యక్రమాలు కుమారి సుగుణ స్వాగతపు నృత్యంతో ప్రారంభమయ్యాయి. కార్యక్రమాంశాలలో తెలుగు, ఉర్దు, గుజరాతీ, ఇంగ్లీషు భాషలకు ప్రాతినిధ్యం లభించింది. పి.యు.సి. విద్యార్థి శ్రీ వెంకటేశ్వరరావు బుల్‌బుల్ తరంగ్ వాద్య కార్యక్రమం ఉత్తమస్థాయిలో ఉంది. శ్రీ సురేంద్ర బహదూర్ పాడిన రెండు ఉర్దూ వ్యంగ్య గీతాలూ చపుకపారు హాస్యాన్ని అందివ్వగలిగాయి. కుమారి పుష్పలత గానం, వి జేంద్ర కుమార్ సైగల్ ఆంగ్ల గీతాలాపన ప్రేక్షకులకు శ్రోతృప్రియంగా ఉన్నాయి. శ్రీ పి. పాండురంగారెడ్డి నిర్వహణలో సాగిన కోలాటం నృత్యానికి సమకూర్చబడిన నేపథ్య సంగీతం భావస్ఫోరక స్థాయిలోలేదు. ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ ఇన్‌ఛార్జి సభ్యుడు శ్రీ కె. వెంకటాచారి నిర్వహించిన ఛాయా ప్రదర్శనం వెనుకనడిచిన వ్యాఖ్యానపు ఔన్నత్యాన్ని అందుకోలేదు. శ్రీ గఫీ నిర్వహణలో నిర్భంగా నృత్యం ఉత్తంసింగ్ గూనివాని అభినయం, గుజరాతీ సూపడానృత్యం ఆకర్షకంగా ఉన్నాయి. వివిధ నృత్య సంగీత కార్యక్రమాలలో పాల్గొన్న సుగుణ, పుష్పలత, నిర్మలాబీసన్, షీలాదేశాయి, జరీన్ దెబారా, అరుణ, ప్రభుల్లాబాల, రఫతుల్లా హుస్సేన్, మంగపతిరావు, మహమూద్ కమాల్ మున్నగు విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమ విజయానికి సాయపడ్డారు.

ఈ కార్యక్రమాలకు సంబంధించిన వారందరికీ శ్రీమతి లక్ష్మీ నంబియార్ బహుమతులు పంచారు వివిధ నృత్య కార్యక్రమాలకు దర్శకత్వం వహించిన శ్రీ ఎ.జి. దేశాయి, శ్రీమతి శకుంతలాదేశాయి, నేపథ్య గాయని కుమారిరమల త్రివేది కూడా బహూకరింపబడ్డారు.

క్రమశిక్షణకు, శాంతి భద్రతలకు ప్రధాన ఉన్నతాధికారి అయిన పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ సమక్షంలో కూడా కళాశాల విద్యార్థులు తమ అవహేళన పద్ధతుల్ని నిగ్రహించుకోజాలక పోవడం విచారకరం.

విజయవాడ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

విజయవాడ, డిసెం 21

ఆలిండియా మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖకు డా॥ శ్రీమతి కె. అచ్చమాంబ యీ సంవత్సరపు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డారు. ఎన్నికయిన ఇతర కార్యకర్తలు: డా॥ సి. ఎస్. గిరి (ఉపాధ్యక్షుడు), డా॥ సి. విశ్వేశ్వరరావు (కోశాధికారి), డా॥ ఎన్. సి. పెకట్రామన్, డా॥ కోశా సాంబశివరావు (కార్యదర్శులు), డా॥ వి. సాంబమూర్తి, డా॥ వి. వి. ఆర్. కుటుంబరావు, డా॥ ఎన్. సర్వేశ్వరరావు, డా॥ కె. శ్రీరామమూర్తి, డా॥ టి. ఎల్. నరసింహమూర్తి, డా॥ ఎన్. వి. ఎస్. అప్పారావు సభ్యులు.

గుడంబానగర్‌లో 9 మంది అరెస్టు

హైద్రాబాద్, డిసెంబర్ 21

"గుడంబా నగర్"గా ప్రఖ్యాతి కాంచిన ధూల్‌పేట ప్రాంతములో 74 ఇండ్లలో పోలీసువారు, ఎక్సయిజు శాఖవారు సోదాచేసి 9మందిని అరెస్టు చేశారు.

ఈ సందర్భముగా 10500 గ్యాలన్ల బెల్లపు ఊట ధ్వంసము చేయబడింది. 153 గ్యాలన్లకాచారా, 47 బారల్స్ స్వాధీనపరుచుకోబడ్డాయి. 12బట్టీలను కూడా వీరు ధ్వంసము చేశారు. గుడంబా రవాణాకు వినియోగమవుతున్న ఒక రిక్షాకూడా పట్టుకొనబడింది.

గోల్కొండవద్ద ఎస్. సి. సి. శిక్షణ శిబిరాలు

సుశిక్షితులై క్రమశిక్షణపరుల ఆవశ్యకతపై కేడెట్లకు ఉద్బోధ

హైద్రాబాద్, డిసెం 21

ఆంధ్ర ఎన్. సి. సి. ఆర్టిలరీయూనిట్లు వార్షిక శిక్షణ శిబిరం గోల్కొండవద్ద ఈనెల 19 న గుంటూరులోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ టి. ఎస్. పాల్‌చే ప్రారంభించబడింది. శిబిర కమాండెంట్ మేజర్ జి. ఏ. డేవిడ్ స్వాగతమిచ్చారు. లెఫ్టినెంట్ ఎం. ఏ. ప్రసాదరావుచే వందన సమర్పణ పిమ్మట ఎన్. సి. సి. శిక్షకుల మార్చిపాస్టు జరిగింది.

డా॥ పాల్ ప్రసంగిస్తూ స్వయంధృతమైన క్రమశిక్షణ గల వ్యక్తులుగా తయారు కావడంలో ఎన్. సి. సి. కేడెట్లకు గల ప్రత్యేకావకాశాలను ప్రస్తావించారు. దేశసేవ చేస్తూ ఎన్. సి. సి కేడెట్లు జాతీయ సైతన్యాన్ని జాతీయైక్యతను సాధించే అవకాశాలున్నాయని ప్రతివ్యక్తీ, తన పరిధిలో పరోపకారం చేయగలడన్న సాంఘిక సత్యాన్ని గుర్తించగలఅవకాశముఎన్. సి. సి. కికలదనీ డా॥ పాల్ అన్నారు.

గోవాలో భారత రక్షణ దళాల కృషిని ప్రశంసిస్తూ డా॥ పాల్ ఎన్. సి. సి. దేశంలో రక్షణ సైతన్యాన్ని కల్గిస్తూ తన ఉన్నత స్థాయి సామర్థ్యం ద్వారా గౌరవాన్ని పొందగలుగుతున్నదన్నారు. దేశానికి సుశిక్షితులైన క్రమ శిక్షణ పరులు కావాలి కావుని యీశిక్షణను దైనందిన జీవితంలో అనుసరించాల్సిందిగా ఆయన కేడెట్లను కోరారు.

గోల్కొండవద్దగలఇబ్రాహింబాగ్ లైన్స్‌లో ఎన్. సి. సి. సీనియర్ డివిజన్ ఇన్‌ఫాంట్రీ అండ్ సిగ్నల్స్ బాయ్స్ శిక్షణ శిబిరానికి 19 వ తేదీ సాయంత్రం భారత రక్షణ శాఖ ఎన్. సి. సి. డైరెక్టర్ మేజర్ జనరల్ ఎ. ఎస్. పథానియా ప్రారంభోత్సవంజరిపినట్లు ఎ. ఎన్- ఎన్. విలేఖరి వ్రాస్తున్నాడు. శిక్షణ పొంది దేశానికి సాయపడాల్సిందిగా ఆయన కేడెట్లను కోరారు- ఎన్- సి- సి- డైరెక్టర్‌గా 2 నెలల క్రితమే పదవి స్వీకరించిన శ్రీ పథానియా వివిధ ఎన్- సి- సి- డివిజన్‌ల తనిఖీ పర్యటనలో ఉన్నారు- ఎన్- సి- సి. కార్యక్రమాలు విపులముగా విస్తరించబడుతున్నాయనీ పదిమంది కలిసి మెలసి క్రమశిక్షణతో వ్యవహరించి శిక్షణ పొందే శిబిరాలే ఒక విద్యా కేంద్రాల వంటివనీ శ్రీ పథానియాఅన్నారు. సిగ్నల్స్‌కోర్‌కు చెందిన మేజర్ ఎం. డి. సాంబశివన్, మేజర్ టి. పెరుమాళ్ మున్నగు అధికారులు ఆయనకు స్వాగత మిచ్చారు. 140 మంది సిగ్నల్‌కోర్‌వారు 550 మంది ఇన్‌ఫాంట్రీవారు యీ శిక్షణ శిబిరంలో 12 దినాల శిక్షణ పొందుతున్నారు.

ఇదికాక నానల్‌నగర్‌లో మెడికల్ యూనిట్‌కోర్ కూడా శిక్షణ పొందుతున్నది. ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో మహిళా కేడెట్లు తమశిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్నారు.

.....

నేషనల్ సేవింగ్స్ డ్రా

సిద్దిపేటలో ముగ్గురికి బహుమతులు

సిద్దిపేట, డిసెంబర్ 21

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ డ్రాలో సిద్దిపేటలోని ముగ్గురు వ్యక్తులకు బహుమతులు వచ్చెను. శ్రీ అనిల్ కుమార్ అను మిట్టపల్లిగ్రామస్తునికి 100 రూ. శ్రీ కె. మల్లయ్యకు (డివిజనల్ పంచాయతి ఆఫీసర్) సిద్దిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు 50 రూ. బహుమతులు వచ్చెను.

× ×

భూములులేని వాండ్లకు భూములు పంచుట సుమారు ముగిసింది. యింతవరకు సుమారు 7,000 ఎకరములతరి, ఖుష్కి భూములు లేనివారికి నొసంగబడెను.

× ×

ప్రభుత్వ ఆర్ట్సు మరియు సైన్స్ కళాశాల స్టాఫ్ మరియు సిద్దిపేట పదునొకండుగురి సభ్యుల జట్టు మధ్యన "క్రికెట్ ఆట పోటి" జరిగెను. పదునొకండుగురిజట్టుకు శ్రీరామచెంద్రన్ (విద్యుచ్ఛక్తి సూపర్‌వైజర్), క్యాప్టెన్‌గా డా॥ కృష్ణయ్య కాలేజి జట్టుకు క్యాప్టెనుగా నుండిరి. పదునొకండుగురి జట్టుకు వారు రెండు విన్నింగులలో 108 పరుగులు చేసిరి. కాలేజి జట్టు మొదటి విన్నింగులో 55, రెండవ విన్నింగులో 68 పరుగులు చేసి 10 వికెట్లతో నెగ్గిరి.

పోలీసు కేసు కొట్టివేత

ఇల్లెందు, డిసెం 21

స్థానిక కాంగ్రెస్ కార్యకర్త శ్రీ యం. వి. గోవర్ధన్‌పై సెక్షన్ 110 ప్రకారము మోపబడిన పోలీసుకేసు స్థానిక ఒకటవతరగతి మేజిస్ట్రేటు శ్రీ మహబూబ్ యిలాహీఖాన్ కొట్టివేసినారు. శ్రీ గోవర్ధన్ తరపున ఖమ్మం అడ్వొకేటు, శ్రీ యస్. సూర్యప్రకాశరావు వాదించారు.

గోవాపై చర్యకు బల్గేరియా సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21

గోవా విముక్తి దీర్ఘకాలికంగా ఉంటున్న అవసరమని భారత ప్రభుత్వము చర్యతీసుకోవడానికి దారితీసిన కారణాలేమిటో వివరించే వార్తల బల్గేరియా పత్రికలు ప్రకటించాయి.

భారతీయ ఇంజనీర్లకు కొత్త బహుమతి

లండన్, డిసెం 21

భారత దేశంలో ఉత్పత్తిలోప్రశంసనీయమైన కృషిచేసే ఇంజనీరుకు ఏటేటా పౌ 50ల బహుమతి యిచ్చేందుకు నిధిని ఏర్పాటు చేసినామని లండన్‌లోని ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ప్రొడక్షన్ ఇంజనీర్ సంస్థ ప్రకటించినది. ఆ సంస్థ శాఖలు కలకత్తా, బొంబాయి, బెంగుళూరులలోఉన్నవి. ఈ నిధికి సర్ వాల్టర్ పరి పౌ 1,000లు విరాళం ఇచ్చారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైద్రాబాదు,డిసెంబర్ 21

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	49-00 52-00
గుజ్జలు	52-00 54-50
నెం. 19 నెంబర్లు	49-00 52-50
దొడ్డు బియ్యం	47-00 49-00
గరక్కలు	47-00 50-00
నానకరాంలు	50-00 55-00
బంగారు తీగెలు	68-00 70-50
గొట్టెబియ్యం	41-00 45-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	57-00 64-50
పాతసాంబర్లు	68-00 88-00
కుసుమ బియ్యం	60-00 62-50
పచ్చజొన్నలు	80-00 84-00
చట్టి జొన్నలు	83-00 86-00
తెల్లజొన్నలు	38 00 42-00
పసుపు	120-00 180-00
కందులు పెద్దవి	42-00 45-75
కందులు చిన్నవి	36-00 40-50
మినుములు	62-00 66-50
సెనగలు	47-00 52-00
పెసలు	39-00 44-00
ఉలవలు	80-00 85-00
బెల్లం	26-00 86-00
మిరపకాయలు	60-00 110-00
చింతపండు	80-00 115-00
ఉల్లిగడ్డ	14-00 17-00
యెల్లిగడ్డ	92-00 104-0
తెల్లనువ్వులు	110-00 180-00
ఆముదాలు	63-00 65-00
ధనియాలు	52-00 59-00
కుసుమలు	46-00 52-00
యిలాతిపల్కు పెద్దది	95-00 102-00
యిలాతిపల్కు సం॥ 18	70-00 78-00
బన్సి గోధుమలు	56-00 61-00
శర్బతి గోధుమలు	48-00 53-00
పత్తిగింజలు	33-00 38 00
కందిపప్పు పెద్దది	64-00 66-00
కందిపప్పు చిన్నది.	51-00 53-00
సెనగపప్పు	54-00 62-00
మినుపపప్పు	84-00 86-00
పెసరపప్పు	60-00 61-00
పల్కునూనె 10 కిలో	17-62 17-75
కల్నివింది	23-50 23-75
అనుములు	38-00 41-00

ఐక్యరాజ్యసమితి సమావేశం వాయిదా

న్యూయార్క్, డిసెం 21

1961 సెప్టెంబరు 21 న ప్రారంభమైన ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశం నేడు భారత కాలమానం ప్రకారం 11-22 లకు వాయిదా పడింది. తిరిగి 1962 జనవరి 15 న సమావేశం భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12-30 లకు ప్రారంభమవుతుంది.

2 వ వారము

వీనస్ పిక్చర్స్

పెళ్ళికానుక

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.

దర్శకత్వం: శ్రీధర్

రాజేశ్వర్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

నేడు, రేపు, ఎల్లుండి

ఉదయం 11-0 గం॥

ప్రత్యేక ఆటలు:

జెమిని వారి తెలుగు చిత్రం

బాలనాగమ్మ

(కొత్త ప్రింటు)

తా: శాంచనమాల, పుష్పవల్లి

ప్రభాత్- హైద్రాబాద్

ప్రత్యేక ఉదయం ఆటలు

11-30 గంటలకు

డిసెంబర్ 22 వ తేదీ శుక్రవారం నుంచి 25వ తేదీ సోమవారంవరకు

సత్యజిత్‌రాయ్ సమర్పించు మహత్తర కానుక

తీన్ కన్య

(బెంగాలీలో)

విశ్వ కవి రవీంద్రుని విరచితమైన మూడుఅత్యుత్తమగాథలు ఇంగ్లీషు సబ్‌టైటిల్స్‌తో చిత్రీకరించబడినవి

లిబర్టీ- హైద్రాబాద్

ఫోన్: 32741.

10 వ సంయుక్త వారం!

వినోదమయ చిత్రం

మైదరాబాద్ మూవీస్ వారి

పెళ్ళికానిపిల్లలు

దర్శకత్వం: సి.యస్.రావు

తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హర్‌నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.

సాగర్- హైద్రాబాద్ చిత్రా- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు రాధాకృష్ణ- మహబూబ్‌నగర్

—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

6 వ సంయుక్త వారం

స్యూ ప్రేసియస్ పిక్చర్స్

జిందగీ ఔర్ ఖ్వాబ్

తారాగణం:

మీనాకుమారి
రాజేందర్ కుమార్
జయంత్
ఆగ
నాజ
ప్రతిమాదేవి
జీవన్‌కళ

దర్శకత్వం: ఎస్. బెనర్జి

సంగీతం: దత్తారాం

కథ: కమల్ అమ్రోహి

లిబర్టీ బషీర్ బాగ్ ప్రకాష్ మంగల్‌హాట్ మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

11 వ సంయుక్త వారము!

ఇంపైన సంగీతము ఉత్తమ కథావస్తువు

రాజశ్రీ వారి

శభాష్ రాజా (తెలుగు)

దర్శకత్వం: రామకృష్ణ

సంగీతం: ఘంటసాల

తా: నాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక,

అశోక్- హైద్రాబాద్.

ఆటలు:- 3-00, 6-15 మరియు 9-30

—శ్రీ రాజేశ్వరి పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ,

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

అత్యతనర పథకం:- దిగువ తెల్పిన వర్గాలలో క్రాఫ్ట్రిఇన్ స్టక్టర్సుగా శిక్షణపొందటానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. ఫిట్టర్సు 2. టర్నర్సు 3. ఎలక్ట్రిషియన్సు 4. వెల్డర్సు 5. మిషినిస్టు.

ఎన్నికైన అభ్యర్థులు పారిశ్రామిక వ్యవస్థలో 6 నెలలపాటు తీవ్ర తరప్రత్యేకశిక్షణ పొందాల్సిఉంటుంది. దీనితోపాటు భారత ప్రభుత్వ కేంద్ర శిక్షణ సంస్థలైన పూనాలో ఉన్న అంధూశ్యాంపులోగాని, కలకత్తా వద్ద వున్న వాలాలోని సంస్థలోగాని 9 నెలలపాటు సంస్థాగతమైన శిక్షణ ఇస్తారు.-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థలో చివరివృత్తి పరీక్షలో ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తులు పంపాలి. వృత్తి పరీక్షలో ఉత్తీర్ణులైనతరువాత అనృత్తిలో మంచిఅనుభవం గడించిఉండాలి.

హెచ్. ఎస్. సి. ఎస్. ఎస్. ఎల్. సి. ఇతర ఉన్నత విద్యార్హతలు కలవారికి ప్రాధాన్యం యిస్తారు.

ఎన్నికైన అభ్యర్థులకు శిక్షణకాలంలో నెలకు రూ. 75ల చొప్పున స్టయిపెండు యిస్తారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన తర్వాత యీ శాఖలో క్రాఫ్ట్ ఇన్ స్ట్రక్టరుగా ఐదు సంవత్సరాల వరకు పనిచేస్తానని ప్రభుత్వానికి ఒక అగ్రిమెంటు బాండు వ్రాసి ఇవ్వాల్సిఉంటుంది. శిక్షణ కాలంలో గాని, యీ శాఖలో నియమింపబడిన తర్వాత నిర్ణీత గడువు ముగియకమునుపుగానీ, విరమించుకున్న యెడల, శిక్షణకాలంలో వారికి జరిగిన శిక్షణఖర్చుల మొత్తాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సిఉంటుంది.

దరఖాస్తులను సాదా కాగితంపై వ్రాసి, దిగువవివరాలను ఇవ్వాలి

1. పూర్తి పేరు 2. జన్మ స్థలం (జిల్లా) 3. జన్మించిన తేదీ 4. సాధారణ విద్యార్హతలు, 5. సాంకేతిక విద్యార్హతలు 6. అనుభవం 7. తెలిసిన భాషలు (చదవటం, వ్రాయటం) 8. ఇతర వివరాలు.

దరఖాస్తుతోపాటు యోగ్యతాపత్రాల ధృవపరచిన ప్రతులను జతచేయాలి.

హైదరాబాదు లోని సాంకేతిక విద్యాశాఖా డైరెక్టరు కార్యాలయానికి 1961 డిసెంబరు 31 వ తేదీలోగా దరఖాస్తులను పంపాలి.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై హాజరు కావాలి.

(సం) సి. వి. డి. మూర్తి

డైరెక్టరు,

సాంకేతిక విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్

హైదరాబాదు-దక్కన్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్.

టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన వాటి సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:-

(1) కాకి, వైట్, బ్లూ డ్రిల్, మల్ మల్ క్లాత్, అన్ బ్లీచ్‌డ్, బ్లూ సర్జ్.
(2) బస్ విండో కర్టెన్లకు క్యాన్‌వాస్ కాకి.
(3) బస్ సీట్లకు అప్ హోల్‌స్టెరీ (రెక్సిన్).

పైన పేర్కొనబడిన 3 అంశములకు విడివిడిగా వర్తి దానికి రు. 5/- చెల్లించి వర్కేజ్ ఆఫీసర్ (జనరల్) కార్యాలయము నుండి షెడ్యూల్డ్ టెండర్ ఫారములు పొందవచ్చును. కాకి టెండరు ఫారములు 26-12-61 నుండి 3-1-1962 మధ్యన యివ్వబడును. పూర్తిచేసిన టెండరు ఫారములు 24-1-62 మధ్యాహ్నం 12-0 గం॥వరకు తీసుకొని అదేరోజు సా॥ 15-0 గం॥ తెరువబడును.

ముషీరాబాద్ గురుప్రసాద్

హైదరాబాద్-ఆం.ప్ర.

తేది : 19-12-61 చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్.

పసందైన 16 వ వారము

భారతీయుల భావపరంపరలు ఆత్మీయముగా వెండితెరపైన సమర్పించబడినది. ఐశ్వర్యము, ఆనందము, అభిమానము, కోపము, పగ, ప్రతీకారముల తీర్చుకొనుటమున్నగు విషయములు, భాషాభిమానము, మతాభిమానము, ద్వేషములు అత్యద్భుతముగా చిత్రించబడి ప్రేక్షకుల నాకర్షించుచున్న ఉత్తమ కథా వస్తువు.

దిలీప్‌కుమార్ సమర్పించుచున్న

సిటిజన్స్ ఫిల్ము

గంగా జమున

(టెక్నికలర్)

సంగీతం: నౌషాద్. దర్శకత్వం: నితిన్ బోస్.



తా॥ దిలీప్‌కుమార్ * వైజయంతిమాల * నాసిర్ ఖాన్

కన్హయలాల్, అన్వర్ హుసేన్, లీలా చిట్నీస్, లేలినాజ్, ఆజ్రా, రామ్‌కుమార్, ఆసాదిప్, హెలెన్.

ప్యాలెస్- హైదరాబాద్. ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 9-00, 6-15, 9-30 గం॥

మరియు అశోక్ నిజామాబాద్. లక్ష్మి గుల్బర్గా. చంద్రకాంత్ రాయచూర్.

—డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిల్మ్స్, సికింద్రాబాద్.

Edited Prnited and Published by N. Narotham Reddy M.A. for the Golkonda Publication Ltd, Golkonda Printing Press Hyderabad A. P

అమెరికన్ కర్షక కుటుంబాల భారతదేశ సంచరణం

జనవరి 5 మొదలు 8 వారాలు

ఫిలడెల్ఫియా (పెన్సిల్వేనియా), డిసెం 21

భారతీయ కర్షకులను, వారి సమస్యలను గురించి స్వయంగా అవగాహన చేసుకొనేనిమిత్తం ఏడుగురుఅమెరికన్ రైతులు తమ భార్యలతో సహా జనవరి 5 వ తేదీన భారత దేశానికి బయలుదేరి వెళ్ళుతున్నారు. వారు అక్కడ ఎనిమిది వారాలు గడుపుతారు.

అమెరికన్, భారతీయ కర్షకుల మధ్య స్నేహ సౌహార్దాలు పెంపొందింపజేసి పరస్పర అవగాహన అధికం చేసేలక్ష్యంతో ప్రారంభింపబడిన పంచవర్గ వినిమయ కార్యక్రమ విభాగంగా ఫిలడెల్ఫియాకు చెందిన ఫార్మర్స్ అండ్ పరల్డు ఎఫైర్స్ (కర్షకులు, ప్రపంచ వ్యవహారాల) సంస్థ యాజమాన్యాన ప్రముఖ కర్షక సంస్థలకు చెందిన ఆరైతు బృందం భారత దేశంలో పర్యటిస్తున్నది.

కృషిక్ సమాజం ఆ అమెరికన్ రైతుదంపతుల భారత పర్యటనను ఏర్పాటుచేస్తున్నది.

భారతదేశంలో ఆ అమెరికన్ రైతులు ప్రముఖ వ్యవసాయ క్షేత్రాలు సందర్శించి ప్రయోగాత్మక అభివృద్ధి పథకాలు శతాబ్దాలుగా వాడుకలో ఉన్న వ్యవసాయ విధానాలు పరిశీలిస్తారు. ముఖ్యసాంస్కృతిక, ప్రభుత్వ ముఖ్య అధికారులతో గోష్ఠులుజరుపుతారు. వివిధ రాష్ట్రాలలో గ్రామీణ ప్రాంతాలలోని కర్షక కుటుంబాలతో వారి భారత సందర్శన కాలంలో సగభాగం గడుపుతారు.

ఈ క్రింది రెండు లక్ష్యాలతో ఈ పథకము ఏర్పాటు చేయబడింది: (1) అమెరికా, భారత దేశాల కర్షకుల మధ్య స్నేహ, అవగాహనలు పెంపొందింప చేయటము, (2) అధిక ఆహారం, పత్తి ఉత్పత్తి చేయటములో భారత కర్షకులకు సహాయముచేస్తూ కృషిక్ సేవా సంస్థలఅభివృద్ధికి తోడ్పడటం.

ముఖ్యముగా భారతీయ రైతుల సమస్యలను అర్థము చేసుకొనేందుకు భారత సమస్యలు అవసరాలు అభిప్రాయాలు అర్థము చేసుకొనేటందుకు, ఈ సమస్యల పరిష్కారములో భారతీయ రైతు స్వయంగా ఎలా కృషిచేస్తాడో లేదా ఇతర దేశాల సహాయముతో ఎలా వాటిని నిభాయిస్తున్నాడో గ్రహించేటందుకూ ఆ అమెరికన్ కర్షక దంపతులు భారతదేశము సందర్శిస్తున్నారు.

—...

ప్రైవేటు పాఠశాలల రద్దు ఉండదు

ప్రభుత్వఉత్తర్వు

హైదరాబాద్, డిసెం 21

ప్రైవేటు ఉపాధ్యాయవృత్తికి ఎట్టి అవరోధములు ఉండవనీ, ప్రైవేటు పాఠశాలలు నిర్బంధవిద్యా విధానము అమలుయందున్ననూ మూసివేయవలసిన అగత్యము లేదనీ, వాటిని యథాతథంగా నడుపుకొనవచ్చుననీ, ఒకటవ ఫారము ప్రవేశార్హత పరీక్షలు ఇదివరకువలెనే ఇకముందు కూడా మామూలుగానే యుండుననీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు విజయవాడ, తెనాలి, నంద్యాల వగైరా పట్టణములనుండి ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం తరపున హైదరాబాద్ నగరమునకు రాయబారము వెళ్ళగా ఆ అందోళనలు గమనించి ఉత్తర్వులు జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘమును, ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిలో నున్న ప్రతి ఉపాధ్యాయుడు సంఘముయొక్క అవసరము తప్పక గుర్తించి ఇంతవరకు సంఘము చేసిన కృషిని దృష్టియందుంచుకొని ఇకముందు ప్రభుత్వము వారి సహాయ సంపత్తితో వృద్ధులను కొనసాగించుకొను అవకాశము ప్రభుత్వముద్వారా పొందుటకు సంఘ సభ్యులుగా చేరి సంఘమును పటిష్టము చేసికొను బాధ్యత వహించవలసినదిగా కోరబడుతున్నది.

సంఘములో చేరు ప్రతి సభ్యుడు సంవత్సరచందా 5 రూపాయలు పంపవలెను. వివరములకు ప్రెసిడెంటు లకవరంవీరభద్రరావు, నరసింహంవీధి విజయవాడ 1. ప్రధాన కార్యదర్శి: యద్దనపూడి లక్ష్మీనరసింహారావు, కేదారేశ్వరపేట విజయవాడ 3 అనుచిరునామాకు వ్రాయవచ్చును.

...—

"జంగ్లీ" ప్రివ్యూ

హైదరాబాద్, డిసెం 21

సుబోధ్ ముఖర్జీవారి "జంగ్లీ" వర్ణచిత్రం ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా విడుదలచేయబడుతున్న సందర్భంగా నేటి రాత్రి దిల్షాద్ టాకీసులో యివ్వబడిన ప్రివ్యూకు ఫిలింరంగానికి చెందిన పలువురు ప్రముఖులు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, ఉన్నతాధికారులు, మంత్రులు, పత్రికా విలేఖరులు హాజరయ్యారు. ఈస్టుమన్‌కలర్ లో తీయబడిన ఈచిత్రములో కాశ్మీర్, సిమ్లా, దృశ్యాలను అందరూ మెచ్చుకున్నారు.

తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ జిల్లాపరిషత్ సభ్యుల సమావేశములో ఈనెల 17 వ తేదీన రాష్ట్రగవర్నర్ శ్రీభీమసేన్ సచార్ ప్రసంగించినప్పటి దృశ్యం.

తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో ఈనెల 16 న రాష్ట్రగవర్నర్ సతీమణి శ్రీమతి లలితాసచార్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనానికి శంకుస్థాపన చేశారు.

ఇండియా ప్రతిపాదన సమితి 17 వ సమావేశం

పరిశీలనకు వాయిదా

న్యూయార్కు, డిసెంబర్ 21

1963 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించాలన్న అంశాన్ని సమితి అజెండాలో చేర్చేవిషయం ప్రస్తుత సమావేశంలో కాక ఈ సారి జరిగే 17 వ సమావేశంలో పరిశీలించడానికి గత రాత్రి సమితి నిర్ణయించింది.

అంతకుముందు భారత దేశం-ప్రపంచదేశాలమధ్య అభిప్రాయ భేదాలు దురభిప్రాయాలూ పెరిగి ఘర్షణలకు అంతర్జాతీయ తీవ్రతలకు దారితీస్తున్నందున 1963 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా సమితి నిర్ణయించాలని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ అంశాన్ని భారత దేశం సమితి అజెండాలో ఇదివరకేఉంచింది గాని సమయంచాలక అది చర్చింపబడలేదు.

కాగా ఈఅంశాన్ని 17 వసమావేశానికి వాయిదా వేద్దామని సమితిఅధ్యక్షుడు మోంగిస్లిం (టునీషియా) సూచించాడు. ఎవరూ వ్యతిరేకించలేదు.

తాండూరులో పంచాయతీ సమితి

హైదరాబాదు, డిసెం 21

హైదరాబాదు జిల్లా తాండూరు పంచాయతీ సమితి, 19 గ్రామాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయముతో హరిజనులు, గిరిజనుల కొరకు నిర్మిస్తున్న 329 గృహాలలో ఇప్పటికి చాలా శాలనీల నిర్మాణం పూర్తిఅయింది. కొన్నిటి నిర్మాణం పూర్తి కావస్తున్నది. నిర్మాణపు పనులలో ప్రజల సహకారం పూర్తిగా లభిస్తున్నదని సమితి అధ్యక్షులు శ్రీ మాదిక్ రావు వెల్లడించారు. సమితి సహాయము లేకుండా గ్రామీణులంతా కలిసి హరిజనులకొరకు ఒక మంచినీటి బావిని త్రవ్వటము సమితి సాధించిన విజయాలలో ఒకటి. సంగం కుర్దు గ్రామములో 23, 25 వ తేదీలలో గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారు.

.....

పశుమాంసంపై అమ్మకంపన్ను

హైదరాబాదు, డిసెం 21

1957వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకము పన్ను చట్టము 5వ సెక్షనులోని 1 వ సబ్ సెక్షనునుసరించి పశు మాంసము అమ్మేవారికి అందు నిమిత్తముచేసే పశువుల కొనుగోలుపై అమ్మకము పన్నును మినహాయించాలని పై చట్ట నిబంధనలననుసరించి ప్రభుత్వము ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ ఉర్దూ మహాసభ

హైదరాబాద్, డిసెం 21

ఈనెల 23 న గాంధిభవన్ ఆడిటోరియమ్‌లో డాక్టర్ తారాచంద్ ఎం, పి. అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఉర్దూమహాసభ జరుగుతుంది. శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ సభ ఆహ్వాన సంఘానికి అధ్యక్షులు

గోవాకు మేజర్ ధాపర్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెం 21

భారత రక్షణ దళాల ప్రధానాధికారి జనరల్ పి. ఎన్. థాపర్ కొందరు సైనిక సీనియర్ అధికారుల వెంటనిడుకొని రేపు గోవాకు వెళ్ళుతున్నారు. వీరు అక్కడి మన సైన్యాన్ని పరిశీలించి గోవాకు సైనిక గవర్నర్‌గా నియమించబడిన కాండెత్‌తో సంప్రదిస్తారు.

రైలు జీప్‌కారుడీకొని 4 గురి మృతి

రాజ్‌కోట్, డిసెంబర్ 21

రఫలేశ్వర్ మరియు సజార్‌బాగ్ స్టేషన్‌లమధ్య ఒక లెవల్ క్రాసింగ్ వద్ద ప్రయాణీకుల ట్రయినుకు జీపు గ్రుద్దుకొని అందులోగల నలుగురు చనిపోయారు. వీరిలో ఇద్దరు వెంటనే చనిపోగా మరి ఇద్దరు ఆస్పత్రిలో చేర్చిన తరువాత మరణించారు.

మురికినీరుపై ఘర్షణలో 7 గురికి గాయాలు

హైదరాబాదు, డిసెం 21

కడపజిల్లా దేవరాపురములో గత మంగళవారము జరిగిన కొట్లాటలో ఏడుగురు గాయపడినారు. వీరిలో నలుగురికి తుపాకి కాల్పుల వల్ల దెబ్బలు తగిలాయి. వీధిలోకి మురుగు నీరు వదలడముపై వివాదము రేగి ఘర్షణ రూపముదాల్చింది. పోలీసులు ఈ గ్రామములో ఇప్పుడు పరిస్థితుల అదుపులోనికి తెచ్చారు.

.....

శ్రీ వి. పి. వామన్‌రావ్

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టరుగా నియామకం

హైదరాబాదు, డిసెం 21

పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ వి. పి. వామన్ రావు ప్రస్తుత డి. పి ఐ. రామ్ లాల్ స్థానే రాష్ట్ర ప్రభుత్వముచే డైరెక్టర్‌గా నియమింపబడినటుల విశ్వసనీయముగా తెలుస్తున్నది. శ్రీరామ్‌లాల్ 1962 జనవరి 6 వ తేదీన రిటైరవుతున్నారు.

సారాయి పరిశ్రమలో మెట్రిక్ పద్ధతి

హైదరాబాద్, డిసెంబర్ 21

1961 జూన్ 1 వ తేదీ నుండి ఒక సంవత్సరంవరకు సారాయి పరిశ్రమలో పై తేదీకి ముందు వాడుకలో వున్నతూనికలు, కొలమానాలనేవాడుకకు భారత ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా అనుమతి యిచ్చింది.

జరిమానాలరద్దు

హైదరాబాదు, డిసెం 21

1960 జులైలోజరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా నేరంచేశాడనే నెపంపై హైదరాబాదులోని పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం గుమస్తాఅయిన శ్రీ ఎం. శాంతయ్యకు విధింపబడిన రు. 100 ల జరిమానాను రద్దుచేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

విద్యార్థులులేని పాఠశాలలు!

త్రివేండ్రమ్, డిసెంబర్ 21

పంతుళ్ళు లేని పాఠశాలలు సాధారణముగా ఉంటూఉంటే కేరళ ప్రభుత్వపు విద్యాశాఖ క్రింద విద్యార్థులు లేని పాఠశాల ఉన్నది.

పాలఘాట్ జిల్లాలోని సంఘమ్ పాఠశాలలో 1961 ఆగస్టు నుండి చదువుకొనే పిల్లలు లేరు. ముఖ్యమంత్రి పట్టంతానుపిళ్ళై నేడు రాష్ట్ర శాసనసభలో లిఖిత పూర్వకముగా సమాధానమిస్తూ ఈ విషయము తెలిపారు. 1961 జూన్ లో ఈ పాఠశాలలో 25 మంది విద్యార్థులుండేవారట. 1960 అక్టోబరు వరకు ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులున్నారు. తరువాత ఒక ఉపాధ్యాయుడు ట్రాన్స్‌ఫర్ చేయబడినారు.

.....

పశ్చిమ న్యూగినీలో సైన్యపు ఆయత్తత

హాలెండియా (న్యూగినీ) డిసెం 21

నెదర్లాండ్స్ న్యూగినీలోని కమాండర్ ఇన్ ఛీఫ్ రియర్ అడ్మిరల్ తమసైన్యాల ఎట్టిదాడి ప్రమాదాన్నైనా ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండవలసినదని ఆదేశాలిచ్చాడు.

ఇండోనేషియా అధ్యక్షుడుడాక్టర్ సుకర్నో పశ్చిమన్యూగినీ (పశ్చిమ ఇరియన్)ను ఆక్రమించుకోవడానికి తమ సైన్యాలకు ఉత్తర్వు ఇచ్చినతర్వాత తాను ఈ ఆదేశాన్ని ఇవ్వాల్సిన అవసరం కలిగిందని తెలిపాడు.

...—

మహబూబునగర్ జిల్లా టీచర్స్‌యూనియన్ ఎన్నికలు

మహబూబునగర్, డిసెం 18

ఇటీవలరాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘ ఆధ్వర్యమున నిర్వహింపబడిన ఎన్నికలలో యీ క్రింది కార్యవర్గాలు వివిధ తాలూకాలలో ఎన్నికయినట్లు జిల్లాకార్యదర్శి శ్రీ ఎ.వి. సుల్తాను ప్రకటించారు.

1.జడ్‌చర్ల- శ్రీ ఎ. రామస్వామి (అధ్యక్షులు), నారాయణరెడ్డి (ఉపాధ్యక్షులు). శ్రీ అబ్దుల్ నబి (కార్యదర్శి), శ్రీ కె.యస్- శర్మ (సం. కార్యదర్శి), శ్రీ తుమయ్య (ట్రెజరర్). 2 మఖ్‌తల్-శ్రీ ఎ.నారాయణరావు (అ), శ్రీ మహ్మద్ భాసిం (ఉ.అ) శ్రీ జానకిరాం, (కా), శ్రీ నారాయణసింగ్ (సంకా). శ్రీతిప్పాజి (ట్రె) 3. నారాయణపేట- శ్రీ కల్యాణరావు (అ), శ్రీ సిద్ధారామప్ప (ఉ.అ), శ్రీ కె.యస్- వర్ధన్ (కా), శ్రీ మహాదేవప్ప (సం-కా), శ్రీరఘునాథ్ ఎల్కోటే (ట్రె). 4 ధన్వాడ- శ్రీ సిద్ధారామప్ప (అ), శ్రీ రామచంద్రారెడ్డి (ఉ-అ) శ్రీ గోవిందప్ప (కా), వహీద్ అలీఖాన్ (సం-కా) శ్రీమతి కె- కావేరీబాయి (ట్రె)5-కోస్గి శ్రీటి- హనుమానులు (అ), శ్రీ ఎ- శరణప్ప (ఉ-అ). శ్రీ బిందాచారి (కా), శ్రీ నారాయణరెడ్డి(సం.కా), శ్రీ పాంరావు (ట్రె) 6 గద్వాల శ్రీ గోపాలరావు (అ), శ్రీగాలయ్య (ఉ-అ), శ్రీరాజగోపాలాచారి(కా), శ్రీ సత్యనారాయణ (సం.కా), శ్రీజి. సోమసుందరం(ట్రె) 7 వనపర్తి శ్రీ యం. కృష్ణమాచార్యులు (అ), శ్రీ కాలకిష్టయ్య (ఉ. అ), శ్రీ సూర్యనారాయణమూర్తి (కా), శ్రీ భీంరావు (సం. కా). 8 ఆత్మకూరు - శ్రీ పి. యస్- శర్మ (అ). శ్రీ జి. కిష్టయ్య (ఉ. అ), శ్రీ పి. సాంబశివుడు (కా), శ్రీ రమాకాంత్ (సం. కా), శ్రీ యం. వెంకటన్న గౌడ్ (ట్రె). 9 ఈజ్ - శ్రీ కె సత్యనారాయణరెడ్డి (అ), శ్రీ కె. నరసింహ (ఉ అ), శ్రీ వై ఇన్నారెడ్డి (కా), శ్రీ శేషిరెడ్డి (సం. కా), శ్రీ యం. ఆర్. వి. శర్మ (ట్రె), 10 అమంగల్ - శ్రీ ఖుర్షిద్ అహమ్మద్ (అ) శ్రీ యం వీరసంగయ్య (ఉ.అ) శ్రీ కె. జంబులన్న (కా), శ్రీ సాంబయ్య (సం. కా), శ్రీ వి. మహదేవి (ట్రె). 11 కొల్లాపూర్ - శ్రీ మహమ్మద్ యాసీం (అ), శ్రీ బుచ్చయ్య (ఉ. అ), శ్రీ వి. డేవిడ్ (కా), శ్రీ ఈశ్వర్ రెడ్డి (సం. కా), శ్రీ యస్. వి. నారాయణ (ట్రె). 12 మహబూబ్‌నగర్ అర్బన్ ఏరియా శ్రీ నారాయణ, (అ), శ్రీ కె. నాగయ్య (ఉ. అ), శ్రీ నాగప్ప (కా), శ్రీ వి- చంద్రయ్య (సం-కా) శ్రీ కె-సి- హెచ్- సుబ్బారాయుడు (ట్రె)- 13 మహబూబ్ నగర్ నాన్ బ్లాక్ - శ్రీ కె- కిష్టయ్య (అ). శ్రీ జ్ఞానప్రకాశం (ఉ- అ), శ్రీ సుబ్బారెడ్డి(కా), శ్రీ మహమ్మద్ షాబుద్దీన్ (సం- కా), శ్రీ కాశయ్య (ట్రె) 14 నాగర్ కర్నూల్ - శ్రీ సూర్యనారాయణ (అ), శ్రీ కృపానందం (కా). శ్రీ రామచంద్రారెడ్డి (ట్రె) 15 కుల్వకుర్తి - శ్రీ పాంబశివమూర్తి (అ), శ్రీ టి.రఘునాథసింగ్ (ఉ అ). శ్రీకృష్ణారెడ్డి (కా), శ్రీశాయిరెడ్డి (ట్రె). 16 కేవల్లి శ్రీకేశవాచారి చారి (అ), శ్రీ కె. జానకీరాంరెడ్డి (ఉ అ), శ్రీ వి. రాములు (కా), 17 దేవరకద్ర శ్రీ వి. వెంకటేశ్వరరావు (అ). శ్రీ రామచంద్రజీ (ఉ అ). శ్రీబుచ్చెట్టి (కా). శ్రీ కె. కిష్టయ్య (సం. కా) శ్రీ ఎం. రాములు (ట్రె)

అఖిలభారత సూర్యవంశ మహాసభ

హైదరాబాద్, డిసెం 21

ఈనెల 22,23,24 తేదీలలో రాజాప్రతాపగిరిజోతిలో సూర్యవంశ మహాసభలు జరుగుతవి. ఈసభ రాష్ట్రశాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రారంభిస్తారు.

—...

నేటి సాయంత్రము 6 గంటలకు ప్రతాపగిరిజోతిలో ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ ల సంఘం తదితర ప్రభుత్వోద్యోగుల సంఘాలచే సమావేశం ఏర్పాటు చేయబడింది.

ముసూరీలో మంచువర్షం

విద్యుత్, నీటిసరఫరాల స్తంభన

ముసూరి, డిసెం 21

ఢిల్లీనగరంలో 17, 18 తేదీలలో అత్యధికముగా మంచు కురిసి నేడు వాతావరణము మామూలుగా వున్నది. ఎక్కువగా మంచువడినందువల్ల నగరములో విద్యుత్, నీటి సరఫరా మరియు తంతి, టెలిఫోన్ సౌకర్యములు చెడిపోయినవి. గత రెండు రోజుల నుండి మంచు కరుగక పోవుటచే నగరంలో చలి బాధ ఎక్కువయినది. దీనివల్ల రెండురోజులు వార్తా పత్రికలు రానికారణమున గోవాపై తీసుకొన్న చర్యనేడే ప్రజలకు తెలిసినది. తపాలా బట్వాడా రెండు రోజులు ఆలస్యమయినది. విద్యుత్ లేనందువల్ల రేడియోలు కూడా పనిచేయలేదు. అనేక చెట్లుపడినందువల్ల విద్యుత్ స్థితిగెలు తెగిపోయినవి. నీటిసరఫరాకూడాఆగిపోయినది.

దివాన్ దేవిడి వద్ద

24-12-61 ఆదివారం

ఉ॥ 10-0 గం॥

గొప్ప వేలం

రహత్‌మంజిల్ దేవిడిలో మిగిలినభాగపు వస్తువులు మరియు ఇతర దేవిడిల వస్తువులు పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు,ఇనుపకమ్మలు, గర్డర్లు, కారుగేటెడ్ జింక్‌షీట్లు, టేక్ వుడ్ బల్లీలు, షాబాద్ రాళ్ళు. ఇతర నిర్మాణపు సామాగ్రి. వుడెన్ మరియు గోడ్రెజ్ స్టీల్ ఫర్నిచర్, కాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు ఇతర ఉపయోగకరమైన వస్తువులు.

డిశంబర్ 23 శనివారం తనిఖీ.

జె. మూసా & సన్స్

ఆక్షనీర్స్ : ఫోన్ : 5111.

నేడు సా॥ 2-30నుండి విడుదల

అద్భుత సాహసకృత్యములు, మహత్తర సన్నివేశములతో ఉత్తమ వినోదమునిచ్చు చిత్రం



తా: వైజయంతిమాల, జెమినీగణేశన్, తంగవేలు, లలిత, రాజు, శాంతి నూతన తార.

దర్శకత్వం: శ్రీ ధర్. సంగీతం: ఎ. ఎం. రాజ.

ప్రభాత్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు రామా- వరంగల్

—విజయ విడుదల.

29-12-61 శుక్రవారము విడుదల.

అత్యుత్తమ వినోదమునిచ్చు సాంఘిక చిత్రము.



లైట్ & షేడ్ సమర్పించు: సంజోగ్

తా: ప్రదీప్‌కుమార్, అనితాగుహ, సుభాషోలె, రాజ్‌మెహర, లలితా మిశ్రా, సుందర్, ఓంప్రకాశ్, మోహన్ రాజ.

నిర్మాణం: ఓంప్రకాశ్. దర్శకత్వం: ప్రమోద్ చక్రవర్తి. సంగీతం: మదన్ మోహన్.

జమ్‌ఖుద్ మహల్ (ఏర్ కండిషన్‌డ్) హైద్రాబాద్. ??? సికింద్రాబాద్.

భగవాన్‌దాస్ లక్ష్మీచంద్ విడుదల.